



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 229 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 25 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 229 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 25 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## ప్రజా సేవల్లో హ్యూమానిటీ..

# పాలనలో ఏఐ

- ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వర్క్‌షాప్
- వర్క్‌షాప్‌కు హాజరై ప్రారంభోపన్యాసం చేసిన సీఎం చంద్రబాబు
- ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపై సీఎం మార్గనిర్దేశం
- ఈ వర్క్‌షాప్‌కు హాజరైన సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు

పెన్ పవర్ డెస్క్:'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా వచ్చారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన జరిగింది. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు.



# టెర్రరిస్టులపై యుద్ధం మొదలుపెడుతున్నాం

## ఫస్ట్ టైం ఇంగ్లీష్‌లో ప్రపంచానికి చెప్పిన మోదీ



- ఉగ్రవాదులకు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- పహల్గామ్‌లో ఉగ్రవాదుల పాశవిక దాడిపై నేరుగా స్పందించిన మోదీ
- బిహార్‌లో జరిగిన ఓ ప్రజా కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని
- ఉగ్రవాదులను వారు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని తీవ్ర హెచ్చరికలు

పెన్ పవర్ డెస్క్:జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదులకు, వారిని ప్రోత్సహించేవారికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి టెర్రరిస్టును, వారికి మద్దతిచ్చే వారిని ఏ మూలన ఉన్నా వెతికి పట్టి శిక్షిస్తామని హెచ్చరించారు. బీహార్ లోని జరిగిన ఓ సభలో అంతర్జాతీయ సమాజాన్ని ఉద్దేశించి మొదటి సారి ఇంగ్లీషులో మాట్లాడిన ప్రధాని మోదీ..టెర్రరిస్టులను భారతదేశం భూభాగం చివరి వరకు వెంబడించి వేటాడుతామని ప్రతిజ్ఞ చేశారు. టెర్రరిస్టుదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి న్యాయం జరిగాలని దేశం మొత్తం ముక్తకంఠంతో ఉందని ప్రధాని అన్నారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాతో ఉన్నారు. మాతో నిలిచిన ప్రజలకు, ప్రపంచ దేశాల

వివరాలు 2లో..

## ఈ సస్పెన్షన్ తాత్కాలికమే...

# మళ్లీ వస్తా

- క్రమశిక్షణ పరమైన కారణాలతో దువ్వాడపై సస్పెన్షన్ వేటు
- ఇటీవలే సస్పెండ్ చేసిన వైసీపీ హైకమాండ్
- పార్టీ కోసం చాలా కష్టపడి పనిచేశానన్న దువ్వాడ
- రాజకీయ క్రీడలో బలైపోయానేమో అనిపిస్తోందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను క్రమశిక్షణ పరమైన కారణాలతో వైసీపీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. తన సస్పెన్షన్ పై దువ్వాడ శ్రీనివాస్ ఓ వీడియోలో స్పందించారు. ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసిందని, ఆ మేరకు విడుదల చేసిన ప్రకటనపై తన అభిప్రాయం తెలియజేస్తున్నానని వెల్లడించారు.

వివరాలు 2లో..

## హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు:

# ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

- పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీవ్ర ఖండన
- ఈ దాడి పాకిస్తాన్ ప్రేరేపిత కుట్రగా ఆరోపణ, పిరికిపంద చర్యగా అభివర్ణన
- ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు హిందువులను లక్ష్యంగా చేసుకున్నారని వెల్లడి
- ఈ కవ్వింపు చర్య నేపథ్యంలో ప్రజలు సంయమనం, ఐక్యత పాటించాలని విజ్ఞప్తి
- అధికారిక తీర్మానం ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించిన సీడబ్ల్యూసీ

పెన్ పవర్ డెస్క్:పహల్గాంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్ర వాద దాడిని కాంగ్రెస్ పార్టీ అత్యున్నత ని ర్ణాయక మండలి అయి న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని పాకి స్తాన్ ప్రేరేపితమైన 'పిరికిపంద చర్య'గా అభివర్ణిస్తూ, దీని వెనుక ఇ స్లామాబాద్

వివరాలు 2లో..




## నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే పనిచేస్తోంది...

# పహల్గామ్ దాడి కేంద్రం వైఫల్యమే

- పహల్గామ్ లో ఉగ్రదాడి
- తీవ్రంగా స్పందించిన షర్మిల
- కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతంలో భద్రతా లోపం ఎందుకు తలెత్తిందని ఆగ్రహం
- మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో యాత్రికులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యమేనని ఆమె ఆరోపించారు. ఈ దాడికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పదవులకు రాజీనామా చేయాలని

వివరాలు 2లో..

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అమిత్ షా, జైశంకర్ కీలక భేటీ

- పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాలు తీవ్ర ఉద్రిక్తం
- సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు, పాక్ పౌరులకు వీసాలు నిలిపివేత
- ప్రతిగా భారత విమానాలకు పాక్ గగనతలం మూసివేత
- రాష్ట్రపతి ముర్ముతో హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్ భేటీ
- G20 దేశాల రాయబారులతో భారత విదేశాంగ శాఖ సంప్రదింపులు



పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను కేంద్ర మంత్రులు అమిత్ షా, జైశంకర్ కలిశారు. పహల్గాం ఉగ్రదాడి, భారత్ చర్యల నేపథ్యంలో రాష్ట్రపతితో భేటీ అయిన కేంద్ర మంత్రులు దేశభద్రత, పాక్ దౌత్యపరమైన

వివరాలు 2లో..

# కూటమి ప్రభుత్వ అప్పులు, సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన

- చంద్రబాబు అనుభవం దృష్ట్యా ప్రజలు నమ్మకం ఉంచారని వ్యాఖ్య
- క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మండిపాటు

వివరాలు 2లో..




పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంపద సృష్టిలో వెనుకబడి, అప్పులు చేయడంలో మాత్రం ముందుందని వైసీపీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక

# ఢీ అంటే ఢీ:

## భారత్‌కు పాక్ కౌంటర్ చర్యలు

- పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ చర్యలకు పాక్ ప్రతిచర్య
- సింధూ జల ఒప్పందాన్ని నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పాక్
- నీటిని ఆపితే యుద్ధంగా పరిగణిస్తామని హెచ్చరిక
- భారత్‌తో సిమ్లా సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల తాత్కాలిక నిలిపివేత
- భారత విమానాలకు గగనతలం మూసివేత, వాణిజ్యంపై నిషేధం
- దౌత్య సిబ్బంది తగ్గింపు, వీసాల రద్దు వంటి ప్రతీకార నిర్ణయాలు

వివరాలు 2లో..



## ఎర్రబెల్లి దయాకరరావుకు షాక్..

# కాంగ్రెస్‌లో చేరిన సన్నిహితుడు!

- కాంగ్రెస్‌లో చేరిన సోమేశ్వరరావు, పలువురు మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

వివరాలు 2లో..

## ఉగ్ర ముప్పు హెచ్చరికలు...

# తిరుమలలో హై అలర్ట్

- పహల్గాం ఉగ్రదాడితో తిరుమలలో అప్రమత్తత
- కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలతో భద్రత పెంపు
- అలిపిరి, ఘాట్ రోడ్లలో వాహనాల క్షుణ్ణ తనిఖీలు
- పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలతో మాక్ డ్రిల్
- ఆలయ పరిసరాల్లో అదనపు బలగాలతో నిరంతర నిఘా

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# బాలినేని ఒంటరివాడయినట్లేనా? ఎవరూ రాకపోవడానికి రీజన్ ఇదేనా?

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో జనసేనలోకి వచ్చేందుకు ఎవరూ పెద్దగా సుముఖత వ్యక్తం చేయడం లేదని సమాచారం. అందుకే బాలినేని శ్రీనివాసులు రెడ్డి ఎంతగా ప్రయత్నించినా కొందరు నేతలు సున్నితంగా తిరస్కరిస్తుండగా, మరికొందరు నేతలు మాత్రం తాము వైసీపీని వదిలి రాలేమని తెగేసి చెబుతున్నారు.

**జిల్లాపై పట్టున్న నేతగా...**

బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఒకరకంగా మిగిలిన నేతలకు కూడా షాకింగ్ కు గురి చేశాయి.

**బాలినేని వెంట..?**

కానీ బాలినేని శ్రీనివాసులు రెడ్డి పార్టీని వీడితే అనేక మంది నేతలు కూడా ఆయన వెంట పోలోమంటూ క్యూ కడతారని భావించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా అదే ఊహించారు. అందుకే బాలినేనికి అంత ప్రాధాన్యత ఇచ్చారు. కానీ బాలినేని చేరి నెలలు కావస్తున్నా ఒక్క పేరున్న నేత కూడా ప్రకాశం జిల్లా నుంచి రాకపోవడం జనసేనలోనూ చర్చనీయాంశమైంది. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు, హామీలు అమలు చేయకపోవడం, తిరిగి జగన్ పుంజుకునే అవకాశాలుంటాయన్న అంచనాలు వినపడుతుండటంతో నేతలు పార్టీని వీడి వచ్చేందుకు సుముఖంగా లేరని చెబుతున్నారు. బాలినేని వదలకుండా ప్రయత్నిస్తున్నా కార్పొరేటర్లు మినహా మరో ముఖ్యనేత ప్రకాశం జిల్లాలో ఆయన వెంట రాకపోవడానికి ఇదే కారణమని అంటున్నారు.

**మానుగుంట కూడా...**

తాజాగా మరో ముఖ్యమైన వార్త వినపడుతుంది. కందుకూరు మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కూడా జనసేనలో చేరతారన్న ప్రచారం జరుగుతుంది. కానీ ఆయనతో బాలినేని మాట్లాడారని, త్వరలోనే జనసేన గూటికి వస్తారన్న క్యాంపెయిన్ సోషల్ మీడియాలో పెద్దయెత్తున నడిచింది. జగన్ వైఖరితో కలత చెంది తీవ్ర అవమానభారంతో వైసీపీని మానుగుంట మహీధర్ రెడ్డి వీడతారన్న ప్రచారంలో మాత్రం నిజం లేదని అంటున్నారు. ఆయన కూడా బాలినేని సంప్రదించినా వెనక్కు తగ్గినట్లు తెలిసింది. దీంతో బాలినేని శ్రీనివాసులు రెడ్డి తాను ఊహించినట్లు.. అనుకున్నట్లు ఎవరూ తన వెంట రాకపోయేసరికి డీలా పడినట్లు బాలినేని సన్నిహితులు చెబుతున్నారు.

# టెర్రరిస్టులపై యుద్ధం మొదలుపెడుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

నేతలకు నా కృతజ్ఞతలు అని అన్నారు. ప్రధాని మోదీ మొదటి సారి ఇంగ్లీషులో మాట్లాడటం సోషల్ మీడియాలో నెటిజన్లు హైలైట్ చేశారు. మోదీ ఇంగ్లీష్ మాట్లాడటం ద్వారా అంతర్జాతీయ లాబీతో పాటు ఉగ్రవాదులను స్పాన్సర్ చేస్తున్న వారికి ప్రత్యక్ష సందేశం అని అంటున్నారు. ఉగ్రవాదానికి, దానిని ప్రోత్సహిస్తున్న వారికి ఇది గట్టి హెచ్చరిక అని ప్రతికార చర్యలు గట్టిగానే ఉంటాయని నెటిజన్లు సోషల్ మీడియాలో ప్లాట్ ఫాంలో కామెంట్స్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని ప్రపంచదేశాలు ఖండించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. భారతదేశంతో సంఘీభావం తెలిపారు. పహల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ హేయమైన దాడికి పాల్పడిన వారిని న్యాయం ముందు నిలబెట్టేందుకు భారతదేశానికి ట్రంప్ పూర్తి మద్దతు ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పౌరులపై జరిగిన పాశవిక ఉగ్రదాడి ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న శక్తులకు ఊహకు కూడా అందని రీతిలో కఠిన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బిహార్‌లో జరిగిన ఓ బహిరంగ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రధాని మోదీ పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై తొలిసారిగా నేరుగా స్పందించి, కీలక వ్యాఖ్యలు చేశారు.

పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడిని కేవలం కొందరు వ్యక్తులపై జరిగిన దాడిగా కాకుండా, యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుక కుట్ర పన్నిన వారికి వారి ఊహకు కూడా అందని శిక్ష పడుతుంది. శిక్ష పడి తీరుతుంది. ఉగ్రవాదుల మిగిలిన మూలాలను కూడా మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది," అని ఆయన ఉద్ఘాటించారు. అమాయక ప్రజలను అతి కిరాతకంగా చంపిన ముష్కరులు ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిని శిక్షించి తీరుతామని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి సంకల్ప శక్తి ఉగ్రవాదుల వెన్ను విరుస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి భారతీయుడిలో ఈ దాడి పట్ల తీవ్ర బాధ, ఆగ్రహం వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశం దృఢ సంకల్పంతో ఉందని, ఉగ్రవాద చర్యల ద్వారా

దేశ ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీయలేరని ఆయన అన్నారు. ఉగ్రదాడిని ఖండిస్తూ, భారత్‌కు అండగా నిలిచిన అంతర్జాతీయ సమాజానికి, వివిధ దేశాల నాయకులకు ప్రధానమంత్రి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ వెనకడుగు వేయదని, న్యాయం జరిగేలా చూస్తామని ప్రపంచానికి సందేశం ఇచ్చారు. "భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, వెంటాడి శిక్షిస్తుంది," అని బిహార్ వేదికగా ప్రధాని స్పష్టం చేశారు.

అంతకుముందు, బిహార్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, దేశ వేగవంతమైన అభివృద్ధికి శాంతిభద్రతలు అత్యంత కీలకమని ప్రధాని నొక్కి చెప్పారు. 'వికసిత భారత్' లక్ష్య సాధనకు 'వికసిత బిహార్' నిర్మాణం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఈ సస్పెన్షన్ తాత్కాలికమే... మళ్లీ వస్తా

- మొదటి పేజీ తరువాయి

"వైసీపీ గురించి మాట్లాడుకునే ముందు జగన్ గారి గురించి మాట్లాడుకోవాలి. నాకు ఈ స్థాయిని, హోదాను ఇచ్చింది జగనే... అందుకు గాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను... పార్టీకి గొంతుకలా మారాను... నాడు ప్రతిపక్షాల మీద గట్టిగా విరుచుకుపడ్డాను. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను... అకారణంగా, వ్యక్తిగత కారణాలు అనే కారణంతో సస్పెండ్ చేశారని తెలిసింది. నా హృదయంలో జగన్ మోహన్ రెడ్డి గారు ఎప్పటికీ నిలిచి ఉంటారు. అయితే, రాజకీయ క్రీడలో నేను బలయ్యానేమో అనిపిస్తోంది. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ, ప్రజాసేవనే పరమావధిగా భావించిన నేను ఎప్పుడూ పార్టీకి ద్రోహం చేయలేదు, అవినీతి చేయలేదు, లంచాలు తీసుకోలేదు, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు, భూకబ్జాలు చేయలేదు... పార్టీ కోసమే అహర్నిశలు పనిచేశాను. తాజాగా జరిగిన పరిణామాన్ని స్వీకరిస్తున్నాను. సస్పెన్షన్ అంటే తాత్కాలిక విరామం అని అర్థం. ఈ తాత్కాలిక విరామాన్ని ప్రకటించినప్పుడు నాకొకటి గుర్తొస్తోంది. గురజాడ అప్పారావు గారు ఓ మాట చెప్పారు... విజయం కోసం విసుగును వీడి విరామమెరుగక పనిచేయండోయ్ అన్నారు... నేను కూడా ఆ విధంగానే విరామం లేకుండా పనిచేస్తాను... కష్టపడి పనిచేస్తాను... స్వతంత్రుడిగా, తటస్థుడిగా, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం, నా గ్రామాల కోసం, నాపై ఆధారపడి ఉన్న కార్యకర్తల కోసం, అభిమానుల కోసం నిరంతరం మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాను... ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామగ్రామాల్లో ఇంటింటికీ ఈ దువ్వాడ శ్రీనివాస్ మళ్లీ వస్తాడు... అన్నింటికీ కాలమే తీర్పు చెబుతుంది. నాకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన టెక్కలి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మర్చిపోను. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలోనే నిమగ్నమై ఉంటాను. నా సేవలు ఎక్కడ అవసరమైతే అక్కడ నేను ప్రత్యక్షంగా ఉపయోగపడతాను. ఇప్పటివరకు అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ కు నా హృదయపూర్వక నమస్కారాలు" అంటూ దువ్వాడ శ్రీనివాస్ తన వీడియోలో పేర్కొన్నారు.

# ఢీ అంటే ఢీ: భారత్‌కు పాక్ కౌంటర్ చర్యలు

**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ కూడా తీవ్రంగా స్పందించింది. సిమ్లా ఒప్పందంతో సహా భారత్‌తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ఈ కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఒప్పందం ప్రకారం తమకు రావాల్సిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా దారి మళ్లించడానికి ప్రయత్నిస్తే, దానిని 'యుద్ధ చర్య'గా పరిగణిస్తామని పాక్ ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించింది. తమ జాతీయ శక్తి సామర్థ్యాల మేరకు పూర్తిస్థాయిలో ప్రతిస్పందిస్తామని స్పష్టం చేసింది.

అంతేకాకుండా, భారత్‌కు చెందిన లేదా భారత్ ద్వారా నడిచే అన్ని విమానాలకు తక్షణమే తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. భారత్‌తో అన్ని రకాల వాణిజ్యాన్ని, పాకిస్తాన్ మీదుగా ఇతర దేశాలకు జరిగే వాణిజ్యాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లు తెలిపింది. భారత్ చర్యలకు బదులుగా వాఘా సరిహద్దు పోస్టును మూసివేయడంతో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌లోని సిబ్బంది సంఖ్యను 30కి తగ్గించాలని,

ఇక్కడి భారత రక్షణ శాఖ అధికారులను బహిష్కరించాలని కూడా పాకిస్తాన్ నిర్ణయించింది.

నిన్న భారత్ తీసుకున్న చర్యలకు ప్రతిగానే పాకిస్తాన్ ఈ నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం, పాక్ దౌత్యవేత్తలను, రక్షణ శాఖ అధికారులను బహిష్కరించడం, పాక్ పౌరులకు వీసాలు రద్దు చేసి 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడం, అటారీ-వాఘా సరిహద్దును మూసివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం, సరిహద్దుల ఆవల హత్యలు, అంతర్జాతీయ చట్టాలను, కాశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను భారత్ పాటించడం లేదని ఆరోపిస్తూ, ఈ పరిస్థితులు చక్కబడే వరకు ఒప్పందాలను నిలిపివేస్తున్నట్లు పాకిస్తాన్ పేర్కొంది.

# కూటమి ప్రభుత్వ అప్పులు, సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదని, అప్పులు, సంపద సృష్టి విషయంలో స్పష్టత కొరవడిందని అన్నారు. ప్రభుత్వ అప్పుల లెక్కలపై ప్రజల్లో గందరగోళం నెలకొందని బుగ్గన పేర్కొన్నారు. అప్పుల గణాంకాలను కొందరు 'మట్కా లెక్కల' మాదిరిగా చెబుతున్నారని ప్రజలు అనుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సంపద సృష్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం దృష్ట్యా నమ్మకం ఉంచారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్రంలో మద్దతు ఉందని చెప్పుకుంటున్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ఎటువంటి సానుకూల మార్పు కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర పన్నుల ఆదాయం రూ. 81,400 కోట్లుగా ఉందని బుగ్గన గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ ఆదాయం, తమ హయాంతో పోలిస్తే 7.5 శాతం తక్కువగా ఉందని, సంపద సృష్టి తగ్గిపోయిందని ఆయన ఆరోపించారు. "సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. ఇదే కూటమి ప్రభుత్వ పనితీరు" అని ఆయన ఎద్దేవా చేశారు.

తాము సామాన్య ప్రజల సంక్షేమం కోసం పాలన సాగించామని, వైసీపీ అప్పులు చేసిందని విమర్శించే కూటమి ప్రభుత్వం, అంతకంటే ఎక్కువ అప్పులు చేసి ఆ నిధులను ఎవరికి పంచుతోందని ఆయన నిలదీశారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలైన పథకాలు ప్రస్తుతం ప్రజలకు అందడం లేదని బుగ్గన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, కూటమి ప్రభుత్వం ఇస్తామన్న హామీలు, పథకాలు కూడా కార్యరూపం దాల్చడం లేదని విమర్శించారు. మరి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంపద అంతా ఎక్కడికి వెళుతోందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

# ఉగ్ర ముప్పు హెచ్చరికలు... తిరుమలలో హై అలర్ట్

**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో, ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుమలలో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల భద్రతకు ఎలాంటి లోపం రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. తిరుమలకు ప్రధాన ప్రవేశ మార్గమైన అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతను గణనీయంగా పెంచారు. అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై ప్రయాణించే వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు, ప్రైవేటు వాహనాలతో పాటు, భక్తులు తీసుకువచ్చే లగేజీని కూడా భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఘాట్ రోడ్డు మధ్యలో కూడా తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచారు. అవాంఛనీయ సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధతలో భాగంగా పోలీసు, టీటీడీ విజిలెన్స్, ప్రత్యేక ఆక్టోపస్ బలగాలు సంయుక్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, భక్తులను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అనే అంశాలపై ఈ డ్రిల్ సాగింది. శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆలయ మాడ వీధులు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ పరిసరాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తూ, భక్తులు ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వారు స్పష్టం చేశారు.

# హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు: ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

- మొదటి పేజీ తరువాయి

హస్తం ఉందని ఆరోపించింది. గురువారం నాడు సీడబ్ల్యూసీ ఒక అధికారిక తీర్మానాన్ని ఆమోదించింది. పహల్గాంలో జరిగిన హేయమైన ఉగ్రదాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు అందులో పేర్కొంది. "పహల్గాంలో జరిగిన ఈ పిరికిపంద ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి" అని తన తీర్మానంలో స్పష్టం చేసింది. దేశంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేందుకే హిందూ యాత్రికులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని సీడబ్ల్యూసీ ఆందోళన వ్యక్తం చేసింది. "దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ తీవ్రమైన కవ్వింపు చర్య నేపథ్యంలో అందరూ సంయమనం పాటించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం" అని తన ప్రకటనలో కోరింది. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అమిత్ షా, జైశంకర్ కీలక భేటీ

- మొదటి పేజీ తరువాయి

చర్యలపై కీలక చర్చలు జరిపారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణ ఉగ్రదాడి ఘటన భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలను తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ దాడిలో 26 మంది అమాయక భారతీయులను ఉగ్రవాదులు బలిగొన్న ఘటనపై భారత ప్రభుత్వం అత్యంత తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌తో కీలకమైన సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు బుధవారం ప్రకటించిన కేంద్రం, పాకిస్థాన్ జాతీయులకు అన్ని రకాల వీసాలను రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది. భారత్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయాలకు పాకిస్థాన్ కూడా ప్రతిచర్యలకు దిగింది. భారత విమానాలు తమ గగనతలం గుండా ప్రయాణించకుండా నిషేధం విధించింది. ఇరు దేశాలు తీసుకుంటున్న ఈ నిర్ణయాలతో సరిహద్దుల్లోనూ, దౌత్యపరంగానూ ఆందోళనకర వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన, అనంతర పరిణామాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి రాష్ట్రపతికి వివరించినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి సంబంధించిన చిత్రాన్ని రాష్ట్రపతి భవన్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.

**దౌత్యపరమైన చర్యలు**

మరోవైపు, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై అంతర్జాతీయ సమాజానికి వివరించే ప్రయత్నాల్లో భాగంగా భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. చైనా, కెనడా సహా పలు జీ20 దేశాలకు చెందిన రాయబారులతో విదేశాంగ శాఖ అధికారులు సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. ఈ భేటీలో ఉగ్రదాడికి సంబంధించిన వివరాలు, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం గురించి వివరించినట్లు తెలుస్తోంది.

# ఎర్రబెల్లి దయాకరరావుకు షాక్.. కాంగ్రెస్‌లో చేరిన సన్నిహితుడు!

- మొదటి పేజీ తరువాయి

సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర రావు సన్నిహితుడు సోమేశ్వర రావు, పలువురు మాజీ సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిఘా వ్యవస్థ బీజేపీ కోసమే పనిచేస్తోంది... పహల్గామ్ దాడి కేంద్రం వైఫల్యమే

- మొదటి పేజీ తరువాయి

ఆమె డిమాండ్ చేశారు. దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని ప్రధాని మోదీ విస్తృతంగా ప్రచారం చేసుకున్నారని, పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేశారని షర్మిల గుర్తుచేశారు. ఏటా కోట్లాది మంది పర్యాటకులు సందర్శించే కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతంలో భద్రతా లోపం ఎందుకు తలెత్తిందని ఆమె ప్రశ్నించారు. "పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరుపుతుంటే అక్కడ కనీస భద్రతా సిబ్బంది లేకపోవడం దారుణం. ఇది కచ్చితంగా ప్రభుత్వ వైఫల్యమే. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం" అని షర్మిల పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని నియంత్రించాల్సిన బాధ్యత బీజేపీ ప్రభుత్వంపై ఉందని, 'చౌకీదార్' అని చెప్పుకునే మోదీ పాలనలో ఇదేనా భద్రత కల్పించే తీరు అని ఆమె నిలదీశారు. ఈ ఘటన స్పష్టంగా నిఘా వైఫల్యమని, దేశ నిఘా వ్యవస్థలు దేశం కోసం కాకుండా, బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారిపైనే దృష్టి సారిస్తున్నాయని ఆమె ఆరోపించారు. "దేశ దర్యాప్తు, నిఘా వ్యవస్థలను సొంత రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారు. నిఘా వర్గాల బలం అంతా ప్రధాని మోదీ కోసం పనిచేస్తోంది తప్ప, దేశ భద్రత కోసం కాదు" అని షర్మిల విమర్శించారు. ఇంత ఘోరంగా భద్రతా వ్యవస్థలు విఫలమైన ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని షర్మిల అన్నారు. వీరు దేశానికి కాదు, బీజేపీకి చౌకీదార్లని ఆమె వ్యాఖ్యానించారు.

# సోమవారం నుంచి ఇసుక సరఫరా కావాలి

● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 24 :** జిల్లాలోని భామిని మండలం నేరడి, పాలకొండ మండలం చినమంగళాపురం ఇసుక రీచుల వద్ద సోమవారం నుంచి ఇసుక సరఫరా కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆ దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇసుక సరఫరాకు సంబంధించి కలెక్టర్ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఇసుక సరఫరా జరగాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఇసుకను తరలించేందుకు వీలుగా స్టాక్ పాయింట్లను సిద్ధం చేసుకోవాలని, ఇందుకు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. ముందుగా కాలుష్య నియంత్రణ మండలి, నీటి పారుదల శాఖాధికారులు రీచులను తనిఖీ చేసి నివేదికలు అందించాలని అన్నారు. అలాగే ఇసుక అక్రమంగా తరలించకుండా ఉండేందుకు పటిష్ట నిఘాను ఏర్పాటుచేయాలని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని, గట్టి పోలీసు బందోబస్తు, బారికేడ్లు, చెక్ పోస్టు, ఆన్ లైన్ వే బిల్లు, రిజిష్టర్లు, రికార్డులు అన్నీ పక్కాగా ఉండాలని అన్నారు. శనివారం నాటికి మొత్తం ప్రక్రియ పూర్తిచేసి సోమవారం నుంచి ఇసుక సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి,జిల్లా గనులు, భూగర్భవనరుల శాఖాధికారి, పోలీస్, నీటి వనరులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్లు, భామిని, పాలకొండ తహశీల్దారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం సమావేశం

విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిష నర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 24. :**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూ టీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఏప్రిల్ 26 న శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మంది రంలో కార్పొరేషన్ సమావేశాన్ని నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదిం చిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 26 న ఉద యం 11 గంటలకు జరుగబోవు జివిఎంసి కౌన్సి ల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషి యో మెంబర్లు మరియు వార్డు మెంబర్లకు కౌ న్సిల్ హాల్ ప్రాంగణంలోనికి ప్రవేశించిన పిదప వారి మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టు కోవలసినదిగా సూచించడమైనదని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్లకు మాత్రమే సమావేశ మందిరంలోనికి అనుమతి ఉంటుందని, ఇతరులను ఎవరినీ కూడా కౌన్సిల్ సమావేశం ప్రాంగణంలోనికి అనుమతించబ దరని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటిటీ కార్డు తో హాజరు కాగలరని, ఈ సమావేశానికి నియమించిన రో అధికారులకు, ఐడెంటిఫికేషన్ అధికారులకు సహకరించవలసిందిగా కోరడ మైనదని కలెక్టర్ తెలిపారు.



# సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన గ్రామసభ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మండల అధికారి టి మధుసూదన్ రావు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీలో ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను గురించి వివరించారు.అలాగే పంచాయతీరాజ్ చట్టం యొక్క విశిష్టతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు, ఉప సర్పంచ్ శ్రీధర్, పంచాయతీ సెక్రెటరీ శివ, కూటమి నాయకులు భూపతి, గాబ్రియల్, మధు రఘు వంశీ శివ, నాయకులు వనపల రాజేష్, అరడ సత్తిబాబు,జానకిరామ్, పొత్తూరు గంగరాజు, పేసా కమిటీ సభ్యులు జోగిరాజు లక్ష్మణరావు,ఆశ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీ చేసిన జనసేన

**కంచరపాలె%శీ%, పెన్ పవర్ ఏప్రిల్ 24:**జమ్మూకశ్మీర్ ఉగ్రవాదుల కాల్పుల్లో విశాఖ వాసి చంద్రమౌళి మృతి చెందారు చాలా.బాధాకరం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నా, ఇది హేయమైన చర్య అని పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అంక ప్రశాంతి పేర్కొన్నారు.చంద్రమౌళి కుటుంబ సభ్యులకు అనేకమంది మరణించిన 27 మంది కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలయజేస్తూ 56 వార్డు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కంచరపాలెం మెట్ట వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో వార్డు జనసేన నాయకులు పెంటకోట శివ, బిశెట్టి వెంకట్రావు, మల్ల బలరాం, జన సైనికులు పాల్గొన్నారు




# చింతపల్లి లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




ప్రజా ప్రతినిధులకు సత్కరణ

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 24:** చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులను అధికారులు శాలువాతో సత్కరించారు పంచాయితీ రాజు వ్యవస్థ వల్లే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు, గ్రామసభలో నిర్వహించడం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెలుగులోకి తీసి వాటిని పరిశీలించే అవకాశం దొరుకుతుందని సమస్యలు శ్రమ దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారుప్రతి ఏటా ఏప్రిల్ 24వ తేదీ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరుగుతుందని ఎంపీడీవో యూత్ శ్రీనివాసరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు శారద ఎంఈఓ ప్రసాదు మండల ఇంజనీర్ ఇంజనీరింగ్ అధికారి బాలకిషోర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజరవల్లి, ఎంపీటీసీ చందాడ జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం





## గ్రామ అభివృద్ధికి పంచాయతీలే మూల స్తంభా లు

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 24 :** గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే మూల స్తంభాలు అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీల కంగా మారిందని, ప్రజలతో నేరుగా సంబంధా లు కలిగిన అధికారులుగా పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు గొప్ప బాధ్యతను నిర్వర్తిస్తు న్నారని తెలిపారు. గ్రామాల్లో స్వయం సమృద్ధికి సర్పంచులు, వార్డు సెక్రటరీలు సేవలు అందిం చాలని సూచించారు. ప్రజలకు ప్రాథమిక సౌక ర్యాలు అందించడంలో ప్రభుత్వ పథకాల పాత్ర ను ఆయన విశదీకరించారు. స్వయం శాసనం %-% గ్రామాల బలపాటు అనే దృక్పథంతో పంచా యతీలను అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద జిల్లాలో ఎంపికైన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు.జడ్పీ చైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ, 73వ రాజ్యాంగ సవ రణ ద్వారా 1993 ఏప్రిల్ 24 నుండి దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు నూతన పునాదులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి గ్రామం అభివృ ద్ధిలో ముందుండేందుకు పంచాయతీ ప్రతిని ధులు నిధుల సమీకరణపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అనంతరం మోడల్‌గా సేవలందిం చిన సర్పంచులను మెమెంటోలను బహుకరిం చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బి. సత్యవతి, డిప్యూటీ సీఈఓ రాజ్ కుమార్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం జనసేన ఇంచార్జి పి వి ఎస్ ఎన్ రాజు కార్యాలయం లో క్రియశిల సభ్యత్వ కిట్లు పంపిణి.

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 24 :**ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చోడవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి వచ్చిన క్రియా వాలంటీర్లు హాజరై కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సిబ్బంది ద్వారా కిట్లు స్వీకరించారు.సభ్యత్వ నమోదు చేసిన వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేసే బాధ్యతను వారికి ఇవ్వడం ద్వారా వారి కృషికి గౌరవం కల్పించడమే కాకుండా, ప్రతి జనసైనికుడికి, వీర మహిళకు ఈ కిట్లు అందేలా చర్యలు చేపట్టబడ్డాయి?

ఈ సందర్భంగా ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో క్రియా వాలంటీర్ల పాత్ర ఎంతో అమూల్యమని, వారికి అధ్యక్షులవారు ప్రత్యేక అభినందనలు తెలుపమన్నారని వచ్చే నమోదు ప్రక్రియలో మరింత గొప్పగా అధిక సంఖ్యలో మన నియోజకవర్గం నుండి నమోదు చేద్దామని అన్నారు. ఎంతో కష్టబడి మన వద్దకు సభ్యత్వ కిట్లను చేర్చిన సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రియా వాలంటీర్లు , జనసైనికులు మాట్లాడుతూ పార్టీ పట్ల మరింత నిబద్ధతతో ముందుకు సాగేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు, గూనూరు మూలునాయుడు, డివిస్ నాయుడు, బలిజ మహారాజు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడ్ల రామ్మూర్తి , సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## గ్రామీణ అభివృద్ధిలో పంచాయతీలదే కీలక పాత్ర

- ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్.




**పరవాడ (పెన్ పవర్) ఏప్రిల్ 24:** గ్రామీణ అభివృద్ధిలో పంచాయతీలదే కీలక పాత్ర అని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మహాత్మా గాంధీ, అంబెద్కర్ చిత్ర పటాలకి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధన కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తోందని ఎంపీపీ తెలిపారు. పంచాయతీల సిబ్బంది , పాలకవర్గం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వెల్లడించారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరింత స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సెంట్రల్ సభ్యులు పైల శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఎం.పి.డి.ఓ ధర్మ రావు, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, ఎం.ఈ. ఓ దివాకర్, మాజీ ఆర్.ఈ. సి.ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల రాధ కృష్ణ, వగ్రీ హరి, మండల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలు పునః ప్రారంభం



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-24.**గత మూడు నెలలుగా సదరం సర్టిఫికెట్ పరిశీలన సందర్భంగా నిలిపివేసిన నేత్ర శస్త్ర చికిత్సలు మరల ప్రారంబించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యుత్తమ నేత్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు ఈ నేత్ర వైద్య చికిత్సలు వినియోగించుకొని కంటి చూపును కాపాడుకోవాలని ఆసుపత్రి ఆర్. ఎమ్. ఓ మరియు నేత్ర వైద్య విభాగాధిపతి డాక్టర్ శ్యామల కోరారు. గ్రామాలలో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిభిరంలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) గుర్తించిన వారికి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో రోజూ వారి నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రి లో శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నేత్ర శస్త్ర చికిత్స నిపుణులు డా వెంకటేష్ నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు పూర్తి అయి ఇంటికి వెళుతున్న రోగులకు ఆసుపత్రి నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు పలు సూచనలు,జాగ్రతలు వివరిస్తూ కంటి రోగుల పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తున్నారు.జిల్లా ఆసుపత్రిలో మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకు రోగులు ధన్యవాదాలు తెలిపారు.

## అటవీ శాఖ పనుల పై విజిలెన్స్ విచారణ..







**కురుపాం ,పాలకొండ ,వీరఘట్టం,పెన్ పవర్, ఏప్రిల్ 24:**
విజిలెన్స్ డిజి శ్రీ హరీష్ కుమార్ గుప్తా గారి ఆదేశాల మేరకు శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా మరియు అమలు విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు పర్యవేక్షణలో అటవీ శాఖ చేపట్టిన వివిధ పనులను పరిశీలనలో భాగంగా గురువారం పార్వతీపురం మన్యం జిల్లా లోని పాలకొండ రేంజ్, వీరఘట్టం సెక్షన్ కు సంబంధించి అటవీ శాఖ చేపట్టిన మొక్కల పెంపకం మరియు ట్రెంచ్ నిర్మాణ పనులు విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స శాఖ డిఈ సత్యనారాయణ, అసిస్టెంట్ జియాలజిస్ట్ సురేష్ కుమార్, ఏఈ గణేష్ పాల్గొని రికార్డులలో పేర్కొన్న విధముగా పనులు జరిగినవా లేదా అను అంశాలను పరిశీలించారు మరియు పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని పేర్కొన్నారు. తనిఖీల లో విజిలెన్స్ అధికారులతో పాటు పాలకొండ అటవీ రేంజ్ కు సంబందించి అటవీ అధికారులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ కాదు గిరిజనులకు దగా డిఎస్సి







- **అల్లూరి జిల్లాలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి.**
- **జిఓ నెంబర్ 3 పునరుద్ధరణకు కృషి చేస్తూ, దానికి బదులుగా నూతన ఆర్డినెన్స్ తీసుకురావాలి.**
- **గిరిజన ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు గిరిజన అభ్యర్థులకే కల్పించాలి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 24.**కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సి గిరిజనులకు దగా డిఎస్సీగా మారిందని, గిరిజన ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజనులకే వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు కొర్ర త్రినాథ్, ముంచంగిపుట్టు మండల గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం ఎం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం గిరిజన సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సి నోటిఫికేషన్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వంద శాతం గిరిజనులు జీవిస్తున్న ప్రాంతంలో 95శాతం గిరిజనేతరులకు డీఎస్సీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 512 పోస్టులకు గాను 482 ఉపాధ్యాయ పోస్టులు గిరిజనేతరులకు కేటాయించి, 30 పోస్టులు మాత్రమే గిరిజన అభ్యర్థులకు కేటాయించడం దుర్మార్గం అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు పర్యటనలో మాట్లాడుతూ.. జిఓ నెంబర్3 రద్దు అయిందని, వాటి పునరుద్ధరణకు కృషి చేస్తూ, దానికి దీటుగా మరో జియో విడుదల చేసి ఆదివాసులకు అన్యాయం చేయకుండా డీఎస్సీ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను మరచి ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మెగా డీఎస్సీలో 16037 ఉపాధ్యాయ పోస్టుల్లో ఆరు శాతం మాత్రమే గిరిజన అభ్యర్థులకు కేటాయించారని దీంతో గిరిజన డిఎస్సి అభ్యర్థులు తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. పాడేరు పాలకవర్గ సమావేశంలో గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడిన మాటలు దుర్మార్గమని, ఓ మంత్రిగా గిరిజనులకు ఏ విధంగా న్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. జిఓ నెంబర్ 3 స్థానంలో క్రొత్తగా ఆర్డినెన్స్ తీసుకువచ్చి ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఈనెల 30 తారీఖు లోపు ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, ఐద్వా మహిళ మండల అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి, వైసిపి నాయకుడు కూడ దాసు, గిరిజన సంఘం నాయకులు జి నారాయణ, పి రామదాసు, కే దోమ్ము, జి జీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జరిగిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన

మీటింగ్ లో మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్.



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 24:**విజయవాడలో జరిగిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆర్ బి ఎస్ మాజీ చైర్మన్ అయిన వేమూరి ఆనంద్ సూర్య ఆధ్వర్యంలో చోడవరం వాస్తవ్యులు ముకవిలి విస్సు, రామశాస్త్రి, తదితరులు పాల్గున్నారు ఈ మీటింగ్ లో పాల్గొవటం మాకు ఎంతో సంతోషంగా ఉందని మా సంఘ అభివృద్ధికీ కావలిసిన సహాయ సహకారాలు అందించటానికి ఆర్ బి ఎస్ సభ్యులు ఎప్పుడు వెనకాడ బోము అని భరోసా ఇచ్చారు

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ 1 ప్రవీణ్ కుమార్



**వంగర పెన్ పవర్.ఏప్రిల్ 24 :**వంగర కస్తూరిబాయ్ పాఠశాలను ఎంఈఓ 1 ప్రవీణ్ కుమార్ గురువారము సందర్శించారు. పాఠశాలలో టెన్త్ మరి ఇంటర్మీడియట్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధిందంలో.ఉపాధ్యాయులు కృషి కూడా ఎంత ఉందనిఆయన ఉపాధ్యాయులను.అభినందించారు. కస్తూరిబాయ్ కళాశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టాపు కుమారి మండల స్థాయిలో 584 మార్కులు సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంతో ఆ విద్యార్థినికి అభినందిస్తూ బహుమతిని ఆయన అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి ఉన్నతమైన విద్యను అభ్యసిస్తే విద్యార్థులు
ఉన్నత శిఖరాలు చేరుకుంటారని ఆయన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితే విద్యను బోధించిన గురువులకు ఎంతో గర్వకారణం అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపాల్ బౌరోతు రొహిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ యాక్టివిస్ట్ అండగా “ వాసుపల్లి”

**కోర్టు ఖర్చులకు రూ.5 వేలు అందజేత**

**కూటమి నేతల పై పోస్ట్ లు పెట్టారనే నెపంతో అతని పై వన్ టౌన్ లో కేసు**

**స్టేషన్ జామీను ఇప్పించిన వాసుపల్లి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 24 :**వైసిపి కార్యకర్తలకు విశాఖ దక్షిణ మాజీ వాసు పల్లి గణేష్ కుమార్ అండగా ఉంటున్నారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అది తన కష్టం లా భావించి ముందుంటున్నారు.తన పరిధి మీద వారికి సహాయం చేస్తున్నారు.అన్ని విధా లుగా వారికి అండగా నిలుస్తున్నారు.ఇటీవల గుడివాడ కి చెందిన వైసిపి సోషల్ యాక్టివిస్ట్
నక్కెళ్ళ శ్యామ్ కూటమినేతలపై తప్పుడు ప్రచా రం చేశారనే అభియోగంతో అతనిపై విశాఖ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.

సమాచారం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ స్థానిక నాయకులకు కార్యకర్తలకు సమాచారం చేరవేసి అప్రమత్తం చేశారు. వారిని స్టేషన్ కి పంపించారు.వాసుపల్లి చొరవతో అత నిని బయటకు తీసుకొచ్చారు.104 ఏరియాలో ని తన కార్యాలయంలో కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5 వేలును నక్కెళ్ళ శ్యామ్ అందజేశారు.కూ టమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు.మంచి పాలన అందించాలని ప్రజలు కూటమి ప్రభు త్వానికి అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం మాత్రం కక్ష సాధింపు చర్యలు టార్గెట్గా పాలన సాగిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపిం చారు.వైసీపీ నాయకులు అలాగే వైసిపి కార్య కర్తల పై తప్పుడు కేసులు బనాయిస్తూ అక్రమం గా అరెస్టులు చేస్తుందని దుయ్యబట్టారు.రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి వైసిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరైనది కాదని చెప్పారు.ప్రజలు అంత



గమనిస్తున్నారని పరిస్థి తులు అనేవి ఒకేలా ఉండమని తప్పకుండా వచ్చే ఎన్నికల తర్వాత తమ ప్రభుత్వమే అధి కారంలోకి వస్తుందని తెలిపారు.

పోలీసులు కూడా కూటమినేతలు చెప్పినట్లు కాకుండా ధర్మంగా వ్యవహరించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

**వంగర పెన్ పవర్ఏప్రిల్ 24 :** ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ హారిక పల్లి సింహాద్రి నాయుడు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ కూరగాయలను స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రుప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ప్రస్తుతము పండిస్తున్న పంటలకు కూరగాయలకు రసాయన పురుగు మందులు అధికంగా వాడడంతో మనకు అనేక రకాలైనటువంటి వ్యాధులు వస్తున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క రైతు రసాయనాలను తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతిపై వ్యవసాయాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోల్ నాయుడు స్థానిక లుపాల్గొన్నారు.



# హుకుంపేట సచివాలయంలో ఘనంగా నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవం.





**గౌరవ ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ మినిస్టర్ కొణిదెల పవన్ కళ్యాణ్ కు పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపిన గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ అధికారులు.**

**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 24.** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయితీ సచివాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు . ముందుగా. మహాత్మా గాంధీ. మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. మరియు స్వాతంత్ర సమరయోధులు మర్రి కామయ్య చిత్రపటాలకు. పూలదండలు. వేసి నివాళులర్పించారు. ఉగ్రవాద దాడిలో హతమైన పర్యాటకుల పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదుపరి.

సర్పంచ్ సమ్మెడ వెంకట పూర్ణిమ. మాట్లాడుతూ. గ్రామాలకు వార్డులకు పంచాయతీలే. బుజబలం. అని ఆమె అన్నారు. పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా నేరుగా నిధులు వస్తాయని. తద్వారా పంచాయతీలో. ప్రతి వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ.మరియు వీధి దీపాలు వంటివి నేరుగా పంచాయతీ ద్వారా అభివృద్ధి చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం. పంచాయతీ కల్పించిందని. ఆమె పేర్కొన్నారు. మరియు

గ్రామ సభలో పలు అజెండా అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ నిషేధంపై తీర్మానం చేసారు .. మరియు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట పూర్ణిమ, సెక్రటరీ సత్యనారాయణ, హుకుంపేట మండలం ఆర్. ఐ. సీతమ్మ, వి. ఆర్. వో. రత్నకుమారి పిసా కమిటీ సభ్యులు గోవింద్ వార్డు మెంబర్స్ నూకరాజు, లక్ష్మణ్ వి. ఆర్. పి. రామయ్య,హుకుంపేట మండలం వైసిపి. నాయకులు అనిల్, రామకృష్ణ, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు..




**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 24,** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో నిర్వహించ బడుతున్న నవోదయం 2.0 ప్రకారం రైడు నిర్వహించి కురుపాం గ్రామంలో అక్రమంగా నాటుసారా అమ్ముతున్న రాయిపల్లి ప్రవీణ్ కుమార్ వద్ద 20 లీటర్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు కురుపాం ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

ప్రవీణ్ కుమార్ ను రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుపరచడం జరిగిందన్నారు.

ప్రవీణ్ కుమార్ కు నాటుసారా సరఫరా చేసే వ్యక్తిని ఇంకా అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

ఎక్కడైనా అక్రమంగా నాటు సారా అద్యం అమ్మితే అటువంటి వారిపై కఠిన చర్ల తీసుకుంటామని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.

ఈ రైడ్ లో జె. రాజశేఖర్ పి.అండ్ ఇ.ఎస్. ఐ.ఆర్ చంద్రకాంత్ మారియు సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కన్నీటి నివాళి

- ఉగ్రదాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతి
- పి.చంద్రమౌళి చిత్రపటంతో నల్ల రిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన
- పాకిస్తాన్ యొక్క పిరికిపంద చర్య గా వర్ణించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సంతాప దినాలులో భాగంగా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యు లు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వ హించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీవీఎంసీ సభ్యులు కోన తాతారావు, సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు బెహెరా వసంత లక్ష్మి, మహ మ్మద్ సాదిక్, కందుల నాగరాజు, బెహరా భా స్కరరావు, మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్య క్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహి ళలు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, కూట మి పెద్దలు పాల్గొన్నారు.

# రేపు ఈ గ్రామాలకు కరెంటు అంతరాయం



**వంగర పెన్ పవర్ఏప్రిల్ 24:** వంగర సబ్స్టేషన్ నుండి 11 కె పిడర్ మరా మత్తల్ భాగంగా మద్దువలస జగన్నాథవలస నీలాయివలస భాగేం పేట పటువర్ధనంనం మగ్గురు సంగాం శరసనపల్లి . కొండవలస అరసాడ. శ్రీహరిపురం ఆర్ఆర్ కాలనీ తదితర గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 1:00 వరకు కరెంటు అంతరాయం కలుగుతుందని ఏ ఈ సాంబశివరావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి మాకు సహకరించాలని ఆయన కోరారు.

## రీ-సర్వే ప్రక్రియ,రెవెన్యూ అంశాలపై క్షేత్రస్థాయి సంపూర్ణ అవగాహన



**ఒక్కరోజు వర్క్ షాప్ లో రెవెన్యూ సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జేసీ కె. మయూర్ అశోక్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 24 :** రీ-సర్వే ప్రక్రియ, ఇతర రెవెన్యూ పరమైన అంశా లపై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే విధి నిర్వహణ సజా వుగా సాగుతుందని జాయింట్ కలెక్టర్ కె. మ యూర్ అశోక్ పేర్కొన్నారు. సర్వే %ు% ల్యాండ్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలు లో గురువారం జరిగిన ఒక్కరోజు వర్క్ షాప్ లో ఆయన వివిధ రెవెన్యూ పరమైన అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ రికార్డు ల నిర్వహణ, ప్రజా వినతుల పరిష్కారం, చర్య లు, రీ-సర్వే ప్రక్రియ నిర్వహణ తదితర అంశాల పై అవగాహన కల్పించారు. సిబ్బంది అడిగిన పలు ప్రశ్నలకు బదులిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఎప్పటికప్పుడు చోటు చేసుకుం టున్న మార్పులు, చేర్పులపై అప్డేట్ అవుతూ ఉండాలని సూచించారు. సర్వే విభాగం సహా య సంచాలకులు సూర్యారావు,పలువురు డీటీ లు,సర్వేయర్ ఇన్స్పెక్టర్లు,మండల,గ్రామ సర్వే యర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన జి.కార్తికేయ రెడ్డి 586 మార్కులు

- ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ డా.గాదె శ్రీనివాసు లు నాయుడు సత్కరించారు.

**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** 2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక పిలకవానిపాలెం నందు గల లక్కీ అమర్ ఇంగ్లీ ష్ మీడియం స్కూలు పారిశ్రామిక ప్రాంతంలోనే అద్భుత ఫలితాలను అందించింది.100% ఉత్తీ ర్ణత సాధించింది.



100% ప్రథమ శ్రేణిలో విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించారు. జి కార్తికేయ రెడ్డి 586 మార్కులు, పి లోకేష్ 580 మార్కులు, జి హేమతేజారెడ్డి 571 మార్కులు, వివేక్ వంశీ 56 9 మార్కులు, వివేక్ 568 మార్కులు, శశి కార్తికే 565 మార్కులు, జోష్నారెడ్డి 565 మార్కులు సా ధించారు. 60 శాతం మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. 586 మార్కులు సాధించిన జి కార్తికేయ రెడ్డిని ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ డా.గాదె శ్రీనివాసులు నాయుడు సత్కరించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ డా. వాసుదేవరావు కార్తికేయ రెడ్డిని, తల్లిదండ్రు లని అభినందించారు.

# మెగా హౌసింగ్ ప్రాజెక్టు ఐకానికా సిటి ఆఫ్ గోల్డ్ శంకుస్థాపన

బ్రోచర్ విడుదల చేసిన చిన జీయర్ స్వామి





**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** రుషికొండ ఐటి హిల్ నెంబర్ 3 వద్ద నిర్మించను న్న మెగా హౌసింగ్ ప్రాజెక్టు ఐకానికా సిటి ఆఫ్ గోల్డ్ కు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి గురువారం శంకుస్థాపన చేసి, బ్రోచర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 97 ఎకరాల సువిశాల మైన ఈ ప్రాజెక్టు వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎన్.సి.సి. సంస్థ అనుభ వజ్ఞులైన ఐకానికా రియల్ ఎస్టేట్ కంపెనీతో కలి సి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం ఆహ్వానిం చదగ్గ పరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొత్తగా రానున్న టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు, టూరిజం, ఫార్మా ప్రాజెక్టుల వల్ల విశాఖలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని చెప్పారు. మై హోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వ రరావు మాట్లాడుతూ గోవాను మించిన సముద్ర అందాలున్న విశాఖ రియల్ ఎస్టేట్ గమ్య స్థానమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకానికా ప్రాజెక్ట్ డైరెక్టర్ కొట్టు మురళి మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ లలో వేల సంఖ్యలో ఫ్లాట్లు, విల్లాలు నిర్మించా మని వివరించారు. కార్యక్రమంలో ఐకానికా ప్రా జెక్ట్స్ ఎండీ కె.ఎల్. సంతోష్, అల్లూరిరంగ రా జు, అల్లూరి సీతారామరాజు, వేణు,కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థ విశిష్టతను వివరించిన ఎంపీడీవో



- సర్పంచ్ కుందేరి రామకృష్ణ సారథ్యంలో గ్రామసభ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయితీ కేంద్రంలో సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పంచాయితీలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి సర్పంచ్ ఆయా శాఖల సచివాలయం సిబ్బందితో ప్రజలకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పంచాయితీ రాజ్ శాఖ యొక్క విశిష్టతను గురించి వివరించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ప్రతి ఏటా ఏప్రిల్ 24వ తేదీన జరుపుకుంటారని, పంచాయితీ రాజ్ వ్యవస్థను రాజ్యాంగబద్ధం చేసిన దినంగా దీన్ని గుర్తుపెట్టుకుంటారని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. 1992లో భారత రాజ్యాంగంలోని 73 వ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను రాజ్యాంగబద్ధం చేశారని వివరించారు. కనుక ఈ రోజును జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం అని పిలుస్తారని ఈ వ్యవస్థ అనేది గ్రామీణ భారతదేశంలో స్థానిక స్వపరిపాలనను అందించడానికి రూపొందించబడింది అని అన్నారు. పంచాయతీ కేంద్రంలో తాత్కాలిక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఎస్ డబ్ల్యు పిసిని పరిశీలించారు. దీని నుండి వర్మీ కంపోస్ట్ చేయుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేరి రామకృష్ణ,ఉపసర్పంచ్ పాపారావు, పంచాయతీ సెక్రెటరీ శివ నాగలక్ష్మి, ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మ, మండల పీసా ప్రధాన కార్యదర్శి, జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదిరి చంటిబాబు, గిరిజన వికాస్ సీఈవో సత్యనారాయణ, వెల్ఫర్ అసిస్టెంట్ పాత్రుడు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, వార్డు సభ్యులు, పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు, ఆశ అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడుతులలో మూగజీవాల మృత్యువాత - పట్టించుకోని అధికారులు

- పది రోజుల వ్యవధిలో 12 మూగజీవాలు మృతి
- అధికారులను వేడుకున్న స్పందన లేదని రైతులు ఆవేదన.
- ఐటిడిఎలో జరుగు మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం
- మాజీ సర్పంచ్ జనం ముల్లు, బాధిత రైతులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 24.** వింత వ్యాధితో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. పది రోజులవ్యవధిలో 12 మూగజీవాలు మృతి చెందడం తో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇంత ఘోరం జరుగుతున్న గ్రామం వైపు కనీసం కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు. మండలంలో గల పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో 10 రోజుల వ్యవధిలో 12 మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన కిరసాని రాజేష్ – 1, సీస రాజబంధు – 03, కిరసాని విగ్నేష్ – 2, ఇంజర్ల సాదూరం – 2, కిరసాని రాజు – 1, సీసా కృష్ణమూర్తి – 1, కిరసాని బుద్దు – 1, గెమ్మెలి సొన్ను – 1. గ్రామంలో 9 మంది రైతుల ఆవులు, గేదెలు, పోతులు మృత్యువాత పడటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులకు సమాచారం అందించినప్పటికీ కనీసం వారు స్పందించటం లేదని, పశువైద్య అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని, వైద్యం అందించి ఉంటే కనీసం బ్రతికేవేమో అని అధికారుల తీరుపై బాధిత రైతులు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పాడేరు ఐటిడిఏ లో జరుగు మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని పనసపుట్టు మాజీ సర్పంచ్ జనం ముల్లు తెలిపారు. మూగజీవాలకు గొంతు వాపు, కడుపు ఉబ్బరంతో నోటి నురుగతో హఠాత్తుగా మృత్యువాత పడుతున్నాయని, అవి దేనికి చనిపోతున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో మార్లు సమాచారం అందించినప్పటికీ మండల పశు వైద్య అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. వేలలో ధనాన్ని వెచ్చించి కొన్న మగ జీవాలు కళ్లెదుట మృత్యువాత పడుతుంటే ఏమి చేయలేని పరిస్థితి నెలకొందని ఓ రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రాణాలతో ఉన్న వాటిని వైద్యం అందించి మూగజీవాలు కోల్పోయిన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# సత్త చాటిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 24:** పది పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాల విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్విద్యార్థులు ప్రతిభ చూపారు ఈ సంవత్సరము పరీక్షలు 157 మంది హాజరు కాగా 120 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సంపాదించి సత్తా చాటారు అని విజ్ఞాన్ డైరెక్టర్ ఎం ఎం కె రాజు తెలిపారు. ఎడ్ల మోనిషా 597,పచ్చర్ల డోలా హరిణి, 595,బాలిబోయినా బాలాజీ 594,కాశీ పల్లి పవన్ కుమార్ నాయుడు 592,డి. గ్రీష్మ 590,కే. తేజ శ్రీ,మొల్ల సాయి,శిరీశా లకు 589చొప్పున వొచ్చాయి అని తెలిపి విద్యార్థి ఉత్తమ ఫలితాలు పొందినందుకు ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి గారికి, ఉపాధ్యాయులకు, అభినందనలు తెలిపారు.



## పహల్గాంలో ఉగ్రదాడిని ఖండిస్తూ జర్నలిస్టుల ర్యాలీ

-జాప్ యూనియన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రిల్ 24 ) :** కాశ్మీర్ లోని పెహల్గాం వద్ద పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వీరికి మద్దతుగా ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, క్రీడా సంఘాలు ర్యాలీలో పాల్గొన్నాయి. స్థానిక అబీద్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీకన్య సెంటర్ వరకు కొనసాగింది. భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి- దేశ ఐక్యత చాటాలి అనే నినాదాలతో ర్యాలీ అధ్యంతం మారుమోగింది. ర్యాలీ అనంతరం శ్రీకన్య సెంటర్ లో మానవహారం ఏర్పాటుచేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాప్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి వేణు మాట్లాడుతూ, అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదమూకల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దాడులకు కారణమైన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి ఉగ్రవాద దాడుల వల్ల పర్యాటక రంగం కుదేలు అవుతుందన్నారు.

వెలగా నారాయణరావు మాట్లాడుతూ స్విట్జర్లాండ్ లాంటి కాశ్మీర్ మన దేశ పర్యాటక రంగానికి ఊతమన్నారు. ఉగ్రవాదుల చర్యకు ప్రపంచమంతా బాధపడుతుందన్నారు. రోటరీ క్లబ్ అద్యక్షుడు రాయుడు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొర్లి రాజు, గౌరవ అద్యక్షుడు లంక శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోసూరి రామకృష్ణ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి రుత్తల శ్రీనివాసరావు, స్థానిక వాసవి క్లబ్ సభ్యులు, ఆయుష్మాన్ క్లబ్ సభ్యులు,రోటరీ క్లబ్ సభ్యులు, నవ్య లయన్స్ క్లబ్ సభ్యులు, శాప్ కోచ్ అబ్బు, నింజాస్ అకాడమీ బాక్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చందనోత్సవం చందనం అరగదీసిన గంటా





**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 24 :**విశాఖ జిల్లా మహా పుణ్యక్షేత్రం లో ఏప్రిల్ 30 వ తేదీన జరగనున్న సింహాచలం శ్రీ వరహానృసిం హ స్వామి వారి చందనోత్సవ ఏర్పాట్లను భీమి లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. సాధారణ, ప్రత్యేక క్యూ లైన్లు, దర్శనానికి పట్టే సమయం, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలు సుకున్నారు. నిర్మా ణంలో ఉన్న క్యూ కాంప్లెక్స్ కు ప్రారంభోత్సవం చేశారు. పాత పి.ఆర్.ఓ. ఆఫీస్ వద్ద చందనో త్సవం రూ.300, రూ.1,000 ల ప్రత్యేక టికెట్ అమ్మకాలను ప్రారంభించి, భక్తులకు అందజేశా రు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ స్వామి వారి నిజరూపాన్ని దర్శిం చుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూ చించారు. అదేసమయంలో సాధారణ భక్తులు ఇబ్బంది పడకుండా దర్శనం చేసుకునేలా తగిన జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.చందనం అరగదీ సిన గంటా సింహాద్రి అప్పన్నను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం మంత్రోర్చనల నడుమ పండితులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం పవిత్రమైన చందనం అరగతీతలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈఓ కె. సుబ్బారావు, ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్, కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, మధు, అవినాష్ తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక కేంద్రాల్లో సమస్యలను త్వరితగతి న పరిష్కరించాలి





**నూతన పరిశ్రమల స్థాపనకు మౌలిక సదుపా యాలు**

**పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు పూర్తి సహకారం**

**డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 24 :**పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో సమస్యలను త్వరితగతి న పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టా లని సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటిం గు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొ న్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆరా తీశారు.కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పని చయాలని సూచించారు. వనరులను సద్విని యోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహ కులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరిప్ యాక్షన్ ప్రణాళికకు శిక్షణ కార్యక్రమం







**గంజాయి సాగును పూర్తిగా నిర్మూలిద్దాం**

**వ్యవసాయ శాఖ అధికారి ఎమ్ శ్రీనివాస బాబు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 24.**మండలంలో గల జర్రేల, బాబుసాల, సుజనకోట, జోలపుట్టు పంచాయతీల పరిధి గ్రామాలలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళిక 2025 - 26 ను గూర్చి గురువారం సమావేశం నిర్వహించి నవధాన్యాలు (పిఎండిఎస్) విధానం గూర్చి వ్యవసాయ, పశుసంవర్ధక సహాయకుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొడి దుక్కులు చల్లుకొనే విత్తన గుళికలు తయారు విధానం అవగాహన కల్పించి తొలకరి జల్లులకు ముందు రైతులు వేసుకునే పంటలు 30 రకాలతో నవధాన్యాలు పీఎండిఎస్ విధానాలు, వాటి నుండి వచ్చే లాభాలు, ఆదాయాలు గూర్చి రైతులకు వివరిస్తూ తెలియ పరచామన్నారు. విత్తన గుళికలు ఎలా తయారు చేయాలో దాని రూపం గూర్చి తయారు చేసి రైతులకు చూపించమన్నారు. గంజాయి సాగు చేయడం చట్టరీత్య నేరమని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించాలని రైతులతో ప్రతిజ్ఞ చేయించామన్నారు. అనంతరం వ్యవసాయ రైతులతో ఆయా గ్రామాలలో ర్యాలీ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్రెల పంచాయతీ సర్పంచ్ భాగ్యవతి, పంచాయతీ సెక్రెటరీలు, వెటర్నరీ సిబ్బంది, గ్రామ పశుసంవర్ధక వ్యవసాయ సహాయకులు, వెలుగు వివోలు, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది లతోపాటు ఆయా గ్రామాల వ్యవసాయ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీడిపిక్కల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి.

**గుమ్మలక్ష్మిపురం. ఏప్రిల్. 24పెన్ పవర్.**

ఇరిడి గ్రామంలో వన్ ధన్ వికాస కేంద్రం ద్వారా జీడిపిక్కల కొనుగోలు కేంద్రాన్ని గురువారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ. ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన జీడిపిక్కలు కొనుగోలు కేంద్రాలను జీడీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని దానివలన దళారుల చేతిలో మోసపోయే అవకాశం ఉండదని ఆమె అన్నారు. కావున స్వయంగా వీ.డి.వీ.కే సభ్యులు ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందని, దీని మార్కెట్ మద్దతు ధర కేజీ 157 రూపాయలు అని తెలిపారు. ఈ అవకాశాన్ని జీడీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వన్ ధన్ వికాస కేంద్రం ద్వారా లక్ష రూపాయలు విలువ చేసే టెంట్ హౌస్ సామాగ్రిని మ్మెల్యే మహిళా సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు చిరు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏ.పి.ఎం రామకృష్ణ,




జనసేన సమన్వయకర్త.ఇరిడి ఎం.పి.టి.సి కద్రక మల్లేశ్వరరావు, వీ.డి.వీ.కే సభ్యులు ఊర్వసి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్,మరియు నాయకులు.వెంకట్రావు, కొండలరావు, బుజ్జేశ్వరరావు, చిన్న, లక్ష్మణరావు, అప్పలస్వామి, సిసిలు, వివోఏలు, వీడివీకే సభ్యులు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు. జీడి రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని సాధువుమృతి-ఎస్సై వెంకటేశ్వర్లు



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 24 :-** ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని సాధువు మృతి చెందిన ఘటన స్థానికంగా ఆవేదన కలిగించింది. ఈ విషయంపై చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు స్పందిస్తూ, "గత వారం రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆ సాధువు చనిపోయినట్టు తోటి సాధువుల సమాచారం," అని తెలిపారు. మృతదేహాన్ని ఆదివారం వరకు చింతపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచనున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ సాధువుని కుటుంబ సభ్యుల వివరాలను గుర్తించేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటోంది. సాధువుకు సంబంధించిన ఏవైనా వివరాలు తెలిసినవారు చింతపల్లి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్సై వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## గ్రామసభల ద్వారానే గ్రామాల అభివృద్ధి సర్పంచ్ పాడిబారికి జ్యోతి



**అరకులోయ పెన్ పవర్ 24:**అల్లూరి సీతారామరాజు జిల్లా,అరకులోయ మండలంలో గ్రామసభల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ పి. జ్యోతి అన్నారు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని మాడగడ పంచాయతీ బోసుబెడ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వెలుగు తీసి వాటిని పరిష్కరించే అవకాశం దొరుకుతుందన్నారు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు బోసుపేట గ్రామంలో 2 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన చేశారు గ్రామంలో రచ్చబండ మురుగు కాలువ విద్యుత్ దీపాలు వెయ్యాలని గ్రామస్తులు కోరారు స్పందించిన సర్పంచ్ పంచాయతీ నిధులతో ప్రాముఖ్యంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు శానిటేషన్ మరియు తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు మీరు చెప్పిన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు సీనియర్ నాయకులు సోనాయి కృష్ణారావు మండియా కేడి బాలరాజు మాజీ ఎంపీటీసీ బీబీ లక్ష్మి, వార్డు సభ్యులు వంతల డేవిడ్, కార్యదర్శి భోగిరాజు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్ చంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు సంఘీభావంగా క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన. ప్రభుత్వ విప్.

**గుమ్మలక్ష్మిపురం ఏప్రిల్ 24.పెన్ పవర్.**జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు.ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. మృతుల కుటుంబాలకు సంఘీభావంగా తెలుపుతు. గురువారం సాయంత్రం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహం నుండి ఎల్విన్ పేట కూడలి వరకు పహల్గాం ప్రాంతంలో ముష్కరుల దాడిలో మృతి చెందిన 26 మంది పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులపై ముష్కరులు దాడిచేయడం తీవ్రంగా కలచివేసింద అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారిలో ఇద్దరు తెలుగువారు ఉండటం తనకు చాలా బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రదాడి చాలా హేయమైన చర్య అని. దీనిని తీవ్రంగా ఖండిస్తునా మని ఆమె అన్నారు.ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు. పాడి సుదర్శన్ రావు, ఏ.ఎం.సి చైర్పర్సన్.కద్రక కళావతి, నియోజకవర్గ ఎ.స్టీ సెల్ ప్రధాన కార్యదర్శి. అడ్డాకుల నరేష్, నాయకులు చిన్న, రాజేష్, దొరబాబు, దివాకర్, శివ, మన్మధ కూటమి నాయకులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో జనసేన పార్టీకి మెండుగా కార్యకర్తలు ఉన్నారు

చాప కింద నీరుల విస్తరిస్తున్న జనసేన

జనసేన పార్టీ అరకు పార్లమెంట్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు వీర వెంకట్



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఏప్రిల్ 24:** రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రధానంగా అరకు, పాడేరు నియోజకవర్గాలలో జనసేన పార్టీ చాపకింద నీరుల పటిష్టంగా విస్తరిస్తుందని, జనసేన పార్టీ కి నాయకులు కార్యకర్తలు ఎంతోమంది ఉన్నారని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. బుధవారం పాడేరులో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి పవన్ కళ్యాణ్ యొక్క ప్రత్యేక టీం వచ్చి క్రియాశీలక సభ్యత్వాలు పొందిన వారికి ప్రశంస మరియు జనసేన పార్టీ సభ్యత్వముల యొక్క ఐడి కార్డులను అందించటం జరిగింది. ఈ సందర్భంగా అత్యధికముగా సభ్యత్వాలు చేసినందుకుగాను గొర్లె వీర వెంకట్ ను ప్రత్యేకంగా అభినందించారు. వారితో గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురు గంగులయ్య సూచనల మేరకు అల్లూరి జిల్లాలో పార్టీ విస్తరణకు విశేష కృషి చేస్తున్నామని అన్నారు. అరకు పాడేరు నియోజకవర్గాలలో భవిష్యత్తులో జనసేన పార్టీ జెండా ఎగరటానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఉప ముఖ్యమంత్రి చర్యలు చేపట్టాలని అల్లూరి జిల్లా జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని వారితో అన్నారు. పార్టీ అభివృద్ధికి అంతఃకరణ శుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపురు గంగులయ్య, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యొక్క ప్రత్యేక టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని అమలు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం

పిసా మండల అధ్యక్షుడు కొర్ర బలరాం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ ఏప్రిల్ 24:** గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయటానికి తహసిల్దార్ కృషి చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో మండల పీసా అధ్యక్షుడు కొర్ర బలరాం ఆధ్వర్యంలో మండల పేసా కార్యవర్గ సభ్యులు ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ సీతారాం కు వినతి పత్రం అందించారు. మండల కేంద్రం మొదలుకొని ఆర్ వి నగర్, రింతాడా,దుచ్చారా పాలెం, పెదవలస దారకొండ తదితర గ్రామాలలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మించుకుంటున్నారని 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుచేసి వీరిపై చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఆదివాసి ప్రాంతాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఆదివాసులను చైతన్యం చేయాలని వినతి పత్రంలో కోరారు. అలాగే గ్రామసభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్క్యులర్ జారీ చేసినప్పటికీ తహసిల్దార్ ఇప్పటివరకు మండలంలో ఎక్కడెక్కడ గ్రామసభలు ఏర్పాటు చేశారని , దీనిపై ఏ చర్యలు చేపట్టారు ప్రజలకు వివరించాలని కోరారు. అలాగే జీకే వీధి మండల కేంద్రంలో గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మించుకొని ఉన్నారని, దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. మరియు ప్రభుత్వ భూములు కూడా ఆక్రమణకు గురి అవుతున్నాయని కావున ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేపట్టాలని కోరారు. మండల కేంద్రంలో గల సర్వే నంబర్ 87 లో గల భూములకు పూర్తి సర్వే జరిపి పేసా చట్టం నిబంధనల ప్రకారం ఆక్రమణకు గురి అయిన స్థలాలను విడిపించి, బాధ్యులపై చర్యలు చేపట్టాలని, ఆ స్థలాలను గిరిజన యువత కు లేదా ప్రభుత్వ బిల్డింగ్ల నిర్మాణానికి ఉపయోగించాలని కోరారు. అలాగే పెదవలస పంచాయతీ చాపరాజుపాలెం, సంకాడ పంచాయతీ జడుమూరు గ్రామాలలో లెట రైట్ తవ్వకాలకు అనుమతులకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది అని, పేసా గ్రామ సభ తీర్మానం లేకుండా ఏ విధంగా అనుమతులు జారీ చేస్తున్నారని, తప్పనిసరిగా పేసా గ్రామసభ అనుమతులు అవసరమని అన్నారు. అలాగే లకవరపేట పంచాయతీ కొడిసింగి గ్రామంలో ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న సూర్యఘర్ సోలార్ పవర్ ప్రాజెక్టుకు కేటాయిస్తున్న భూముల కొరకు కూడా పేసా గ్రామ సభ తీర్మానం చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మరీ ముఖ్యంగా 1/70 చట్టాన్ని 5వ షెడ్యూల్ ఏరియాలో పటిష్టంగా అమలు చేయటానికి, జిల్లా కలెక్టర్ జారీ చేసిన జీవో ప్రకారం ఆదివాసీలకు చట్టంపై అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. డిప్యూటీ తహసిల్దార్ సీతారాం, ఆర్ఐ మహాదేవులకు పేసా మండల అధ్యక్షులు కొర్ర బలరాం, ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు, పేసా గౌరవ అధ్యక్షులు గొర్లె వీర వెంకట్, కోశాధికారి లకే రామచంద్రుడు వినతి పత్రాన్ని అందించారు.

## ఘనజీవామృతం సామూహిక తయారీ మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసు





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 24 :-** చింతపల్లి పంచాయతీ గడపరాయి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసు ఆధ్వర్యంలో ఘనజీవామృతం సామూహిక తయారీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 20 మంది ఉత్తమ రైతులు ఒకేరోజు 100 కిలోల గణజీవామృతాన్ని సిద్ధం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు ఘనజీవామృతం మరియు ద్రవ జీవామృతం తయారీ విధానం, అవసరమైన పదార్థాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించబడింది. ప్రకృతి సేద్యంలో ఘనజీవామృతం వాడకం పంటల ఆరోగ్యానికి, నేలపాళీల పెంపుదలకు ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. రాబోయే 2025%-%26 ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతు తప్పనిసరిగా నవధాన్యాల సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ఇతర గ్రామాల రైతులకు ఆదర్శంగా నిలిచేలా ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డివిజన్ ఇంచార్జ్ జె. వెంకటరమణ, యూనిట్ ఇంచార్జ్ కొర్ర మోహన్ రావు, ఐసీఆర్పీలు గదుతూరి బొజ్జి పడాల్, కోరాబు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో శ్రీ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం





అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఈనెల 24 నుండి 27 వరకు

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 24:-** చింతపల్లి ప్రాంతఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరమహోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియ హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శులు పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్యల ఆధ్వర్యంలో ఈ మహోత్సవం నిర్వహించబడుతోంది. ఏప్రిల్ 24 నుండి 27వ తేదీ వరకు జరుగనున్న ఈ ఉత్సవం 110 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగి ఉండటం విశేషం. గత ఏడాది జాతర జరుగపోవడంతో ఈ ఏడాది జాతరను అత్యంత అద్భుతంగా నిర్వహించేందుకు విద్యుత్ అలంకరణ చేయడం జరిగిందిఅమ్మవారిఆలయాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం మండపం దగ్గర బార్కేడ్లు ఏర్పాటు చేశారు అమ్మవారి పాదాలు ప్రతిష్ఠ పతిష్టించేందుకు శతకం పట్టు మండపం ఏర్పాటు చేశారు పాడేరు మోదకొండమ్మ అమ్మవారి జాతర తర్వాత ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఇది అతిపెద్ద జాతరగా గుర్తించబడుతోంది.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి విశేష పూజలు, పసుపు-కుంకుమల సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. ముత్యాలమ్మ గరగల సర్వ వంశీయుల స్వారాల నుండి సతకంపట్టువరకుఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయడం ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. జాతర సందర్భంగా చింతపల్లి గ్రామం సందడిగా మారింది. అమ్మవారి జాతర కోసం మూడు వేదికలు ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా పరిషత్ హైస్కూల్లో సబ్ జైలు అమ్మవారి గుడి వద్ద మూడు వేదికలు ఏర్పాటు చేయడం జరిగింది తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పూజా సామగ్రి, ఆభరణాలు, బొమ్మలు, ఫుడ్ స్టాళ్లు, స్థానిక హస్తకళల వస్తువులతో కూడిన షాపులు భక్తులకు విశేష ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ గ్రౌండ్లో జాయింట్ వీల్, రకరకాల డిస్కో బ్రేక్ డాన్సు చేశారు, పొరుగు గ్రామాలు, పట్టణాల నుంచి వచ్చిన వ్యాపారులు జాతరకు వాణిజ్య రంగంలో కొత్త ఊపునిచ్చారు.



భక్తుల సంఖ్య ఈసారి రికార్డు స్థాయిలో ఉండే అవకాశంతో, భద్రతా చర్యలు మరింత పటిష్టంగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చింతపల్లి పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది. ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ పికెట్లు, క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు పూర్తయ్యాయి.,

ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఎస్ఐ వెంకటేశ్వరరావు, వెంకటరమణ,ఆధ్వర్యంలో భద్రతా చర్యలు నిరంతరం పర్యవేక్షణ 300 మంది పోలీస్ సిబ్బందితో ఈ జాతర ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేశారు



## ఆదివాసి ఆత్మగౌరవ సభ %d% ర్యాలీ కరపత్రాలు విడుదల.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 24.పెన్ పవర్.**మే నెల 7వ తేదీన జరగబోయే ఆత్మగౌరవ సభ ర్యాలీ కరపత్రాలను గురువారం నాడు మండలం లో టి.ఆర్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రోబా లోవరాజు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేస్తూ రాష్ట్రంలో ఆదివాసులకి జరుగుతున్న అన్యాయంపై ప్రజలు మరియు ప్రజా సంఘాలు ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సభ నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ.

ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిందని సంతోషం కనీసం ఏ ఒక్క ఆదివాసుల్లో కూడా లేకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం వెంటనే దిని పై స్పందించాలని.ఆయన కోరుచున్నామని. చెప్పారు. అలాగే మా డిమాండ్స్ :-

1.ఆదివాసులకు ప్రత్యేక ఉద్యోగ చట్టం చేయటం.

2. 1/70 చట్టం పరిరక్షించడం .

3.ఏజెన్సీలో ఉన్న ప్రతి ఆదివాసికి టిడ్కో తరహాలోని ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వడం.

4.ట్రైబల్ అడ్వైజర్ కమిటీ నియమించాలి.

5.ప్రతి ఆశ్రమ పాఠశాలలో వైద్య సిబ్బందిని నియమించాలి.

అనే డిమాండ్స్ తో బహిరంగ సభ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు %d% ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రచార కమిటీ వైస్ చైర్మన్ రోబ్బా లోవరాజు,జే.ఏ.సి వైస్ చైర్మన్ దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణారావు,లక్ష్మయ్య,సూర్యం,కొండలరావు, గిరిజన నాయకులు. మరియు తదితరులు పాల్గొన్నారు

## అఖిల్ విద్యాసంస్థల్లో ఘనంగా మూడో వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ విజయ, న్యాయవాది బుగత శివ



**ప్రతిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** అఖిల్ విద్యాసంస్థల మూడో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రతిపాడు దేవర్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ, బలాజ్ కమిటీ సభ్యులు లాయర్ బుగత శివ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ సమాజం లో పిల్లలు అన్ని రంగాల్లో రాణించటానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర కీలకమైందని అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తే సమాజం బాగుంటుందని అన్నారు. లాయర్ బుగత శివ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర ముఖ్యమైనది అని పేర్కొన్నారు. విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ అఖిల్ విద్యాసంస్థ సమాజానికి సమర్థవంతమైన విద్యార్థులని ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దటానికి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత, స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మెళ్ల పుష్పలత, స్థానిక వ్యాపారవేత్త అనంతలక్ష్మి శ్రీను ఉపాధ్యాయులు నాగశ్రీ, ప్రశాంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సానా అభినందనలు





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 24 :**పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600/600 మార్కులు సాధించిన యాళ్ల భవాని శ్రీనివాసు దంపతుల కుమార్తె యాళ్ల నేహాంజని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దరవాణి (ఫోన్) లో అభినందించారు. వారి తరుపున ఎంపీ పిఆర్వో మేకా లక్ష్మణమూర్తి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ స్వగృహం లో కలిసి శాలువా కప్పి మెమెంటో అందజేశారు అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో తృతీయ స్థానం సాధించిన నీలి సుచిత్ర ను ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్(బున్ని),నులుకుర్తి వెంకటేశ్వరరావు,ముత్యాల అనిల్, మాజీ కార్పొరేటర్ దశరథ్ నాగిరెడ్డిబుజ్జి,రామునాయుడు, జిన్నూరి బాబ్జి,దొరబాబు, దుర్గాప్రసాద్, చలపతి,వాసంశెట్టి శివ శంకర్, వాసు, తోట వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో 584 మార్కులు సాధించిన గంగాధర్.




**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 24:**రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో కే గంగవరం మండలం 98% ఉద్యోగం సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, ఆంజనేయులు తెలిపారు. మండలంలోని పది పబ్లిక్ పరీక్షలకు 417 మంది విద్యార్థులు హాజరు కాగా 410 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో దంగేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అల బాల గంగాధర్ 584 మార్కులు సాధించి మొదటి స్థానం నిలిచారు. మల్లిపూడి సాయి వెంకట్ 581 మార్కులు సాధించి రెండో స్థానం నిలిచారు.కుందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పంపన సుమ 574 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మండలం నాయకులు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పామర్రు, కుందూరు,శివల, సత్యవాడ, కూళ్ళ, సుందరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాయి. దంగేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 98% ఉత్తీర్ణత సాధించింది. కే గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 96% ఉత్తీర్ణత సాధించింది. కోటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 94 శాతం ఉత్తీర్ణత, అద్దం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 93% ఉత్తీర్ణత సాధించినట్లు మండల శాఖ అధికారులు తెలిపారు.

## గజ్జరంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం




**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 24:**గజ్జరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా సర్పంచ్ రాంబాబు, ఉప సర్పంచ్ శేషు జాతీయ నాయకులైన గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ గండి రాంబాబు మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1994 లో పంచాయతీ రాజ్ చట్టాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఆయా రాష్ట్రాల పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖలతో సంయుక్తంగా కలిసి పనిచేస్తుందని పేర్కొన్నారు. మన గ్రామాలకు పంచాయతీలు వెన్నుముకలుగా పని చేస్తున్నాయని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ రాజ్యం ద్వారా రామ రాజ్యం సాధించాలని కలలు కన్న గాంధీని దృష్టిలో పెట్టుకుని దేశాభివృద్ధికి మూలం గ్రామాలే, అందుకే గ్రామ పంచాయతీ రాజ్ శాఖకు కొన్ని విస్తృతమైన అధికారాలు భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించడం జరిగిందని తెలిపారు. తద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటుపడడానికి వీలు కల్పించడం జరిగిందని, అందుకే స్థానిక ప్రజల సహాయ సహకారం ఆయా గ్రామాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేషు గ్రామ, వీఆర్వో సాయి, సచివాలయ సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల మౌన దీక్ష



**గోపాలపురం/దేవరపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 24.** జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ నాయకులు గురువారం మౌన దీక్ష చేపట్టారు. దేవరపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కట్నం గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిని యావత్ ప్రపంచం ఖండిస్తుందన్నారు. విహారయాత్రకు వెళ్లిన వారిని అత్యంత కిరాతకంగా చంపడం బాధాకరం అన్నారు. గుంపులుగా వెళుతున్న వారిని నిలువరించి వారి మతాన్ని అడిగిమరీ చంపడం అనేది క్షమించరాని నేరం అన్నారు క్షమించరాని నేరం అన్నారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మృతి చెందిన వారికి సంతాపం తెలియజేయడంలో భాగంగా దేవరపల్లి జనసేన పార్టీ కార్యాలయం వద్ద మౌన దీక్ష చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయుడు దుర్గాప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, కంబాల సత్తిబాబు, పోసిన వెంకటరత్నం నాయుడు, హనుమ రెడ్డి అంజి, పాపోలు ప్రదీప్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని ఖండించిన ముస్లింలు

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:24:**ఏలూరు జిల్లా చింతలపూడి భారతీయూల పై దాడి అమానుషం, ఇస్లాంలో హింసకు తావు లేదు జమ్మూ కాశ్మీర్ లో పహల్గా %శీ% లో జరిగిన ఉగ్ర దాడిని చింతలపూడి పట్టణ జామియా మసీదు కమిటీ ,పట్టణ జమాతే ఇస్లామీ హింద్ తరుపున గురువారం జామియా మసీదు ఆవరణలో విడుదల చేసిన ప్రకటనలో ఖండించారు.దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్ ( బాబు) మాట్లాడుతూ భారత దేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటు తుంది అని,భారత రాజ్యాంగం సూచించిన విధంగా కుల మతాలకు అతీతంగా దేశంలో అందరూ సోదరుల కలసి మెలసి ఉంటున్నారని అన్నారూ.దేశం అభివృద్ధి,మత సామరస్యం ఓర్వలేక ఉగ్ర వాద ముష్కరులు భారతీయుల పై పాశవికంగా కాల్పులు జరపడం పిరికి పంద చర్య అని అన్నారు. దీనిని పట్టణ ముస్లింలు అందరు తరుపున ముక్త కంఠంతో ఖండిస్తున్నాం అని,దాడికి పాల్పడిన వారిపై భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జ మాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని,ఇస్లాంలో హింసకు తావు లేదు అని,హింస కు పాల్పడే వారు నిజమైన ముస్లిం కాజాలరు అని మహమ్మద్ ప్రవక్త ఆనాడే తెలిపారని అన్నారు.ఏ మత గ్రంథం కూడా ఎదుట వారి ప్రాణాన్ని తీయమని చెప్పదు అని,ఎవరెన్ని కుట్రలు,దాడులు చేసినా భారత దేశంలో మత సామరస్యాన్ని విడదీయ లేరు అని అన్నారు.ఈ సమావేశంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలాని,కమిటీ ముఖ్య కార్యవర్గ సభ్యులు ఎండీ ఇస్మాయిల్,సయ్యద్ రజాక్,యస్, కె.సుభాని,ఇమ్రాన్, పాషి,అబిద్,అజాద్,రసూల్, వహబ్,ముజీబ్,జానీ,సల్మాన్ ,మసీదు ఇమామ్.,మౌజన్ లు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉత్తమ పంచాయతీగా పినపల్ల






- రూ 1.67 కోట్ల వ్యయంతో గ్రామాభివృద్ధి
- రాష్ట్రస్థాయిలో మార్మోగుతున్న గ్రామ కీర్తి ప్రతిష్ట
- అవార్డు సాధించిన సర్పంచ్ సుభాష్‌కు ప్రశంసలు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందనలు

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 24:**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలో ఉన్న కుగ్రామం పినపళ్ల, గత 50 యేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని పోల్చి చూస్తే గత నాలుగేళ్లలో జరిగిన గ్రామాభివృద్ధి నభూతో.., నభవిష్యత్ అన్న రీతిలో కొనసాగింది. గతంలో మూడేళ్లు ప్రతిపక్షంలో ఉన్నా ఏమాత్రం అధైర్యపడకుండా స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉన్న పరిచయాలతో గ్రామానికి నిధులను వరదలా పారించిన గ్రామ సర్పంచ్ సుభాష్ రాజకీయాల్లో కొత్త ఒరవడిన సృష్టించారు. రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా గత నాలుగేళ్ల కాలంలో ఏకంగా రూ 1.67 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టి విమర్శలకు నుంచి ప్రశంసశలు అందుకున్న ఘనత సర్పంచ్ సుభాష్‌కు దక్కుతుంది. గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన సర్పంచ్ సంగీత సుభాష్ పేదరిక నిర్మూలన, జీవనోపాధి కల్పనలో అమరావతిలో రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి శశి భూషణ కుమార్, రాష్ట్ర కమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అమరావతిలోసర్పంచ్ సుభాష్‌ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

### పేదరిక నిర్మూలన-జీవనోపాధి కల్పనలో అవార్డు

రాష్ట్ర స్థాయిలో గ్రామ పంచాయతీలకు సంబంధించి వివిధ కేటగిరిల్లో ప్రవేశపెట్టిన అవార్డుల్లో పినపళ్లకు పేదరిక నిర్మూలన, జీవనోపాధి కల్పనలో ఉత్తమ అవార్డు వరించింది. గ్రామ శివార్లలో నెలకొల్పిన శ్రీకృష్ణ ప్రభాస్ పేపరుమిల్లులో స్థానికులకు ఉపాధి అవకాశాలను మెండుగా అందించేందుకు తీవ్రంగా కృషి చేసారు, ఓఎన్‌జీసీ ఏర్పాటు చేసిన రిగ్‌ల వద్ద కార్మికులకు ఉపాధి కల్పించారు. ఓఎన్‌జీసీ అధికారుల సహకారంతో గ్రామంలోని రైతులకు సర్కియెన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు క్రమం తప్పకుండా పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుని గ్రామానికి ఆపద్బాంధవుడిగా మారారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం క్రింద రికార్డు స్థాయిలో ఉపాధి కూలీలకు పని కల్పించారు.

### అభివృద్ధిలో అగ్రగామి ఆగ్రామ పంచాయతీ

ఆలమూరు మండలంలోని పినపళ్లను ఆగ్రామ సర్పంచ్ సుభాష్ అట్టడగు స్థాయి నుంచి అగ్రగామిగా తీర్చి దిద్దారు. 2021 మార్చిలో గ్రామ పంచాయతీలకు ప్రతిష్టాత్మంగా జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున సుభాష్ సర్పంచ్ బారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పటి నుంచి గ్రామాభివద్ధికి విశేష కషిచేస్తూ వస్తున్నారు. గత రెండేళ్ల కాలం క్రిందట నుంచి ఈ గ్రామ పంచాయతీ అభివద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఆ గ్రామం వచ్చి పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నాయి.

### సామాజిక, స్వచ్ఛంద సేవల్లోనూ ప్రత్యేకం

రాజకీయాలు, అభివృద్ధి తోపాటుగా సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో సర్పంచ్ సుభాష్ ప్రత్యేకతను చాటు కున్నారు. తన సోదరుడు దివంగత సంగీత సాయి గుణ రంజన్ స్ఫూర్తితో గ్రామంలోనే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలకు నిరంతరం వైద్య సేవలను అందిస్తున్నారు. అర్థరాత్రి, అపరాత్రి అని చూచుకోకుండా అన్ని వేళల రోగులకు సేవలు అందిస్తూ ఆపద్బాంధవుడుగా నిలిచారు. దీంతో పాటు పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యాన్ని అందించేందుకు కృషి చేశారు.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలమూరు ఎంపీడీఓ ఏ రాజు, పేపరుమిల్లు యాజమాన్యం, ఓఎన్‌జిసి అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు సర్పంచ్ సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

## మాట తప్పిన కూటమి ప్రభుత్వం...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్24:** తాము అధికారంలోకి వస్తే ఆదివాసీ యువతకు జి. ఓ నెంబర్ 3 తీసుకోచ్చి 100% ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీఇచ్చి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాకా దాని సంగతి ప్రక్కన పెట్టి మెగా డీఎస్సీ ని ప్రకటించి ఆదివాసీలను తీవ్రంగా మోసం చేసారని ఆదివాసీ సంఘాల కూటమి నాయకులు ఆదివాసీ చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ల. లచ్చిరెడ్డి, ఆదివాసీ గిరిజన సంఘంరాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల.బాబురావు విమర్శించారు.

స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ విషయంపై అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావటంలో విఫలం అయ్యారని, ఇలాంటి చేతకాని ప్రజాప్రతినిధులను ఎన్నుకుని తప్పు చేశామని, కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని ఆదివాసీలు మనోవేదన చెందుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

ఉద్యోగాలు లేకా ఇప్పటికే చాలా మంది ఆదివాసీ యువత గంజాయికి , మద్యానికి, జూదానికి (పేకాట, చిత్తూలాట, కోడి పందాలకు) అలవాటు పడ్డారని, 100% ఉద్యోగాలు లేకపోవటంతో 95 శాతం యువత అసాంఘిక కార్యకలాపాల వైపు చూసే అవకాశం ఉందని, అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని వారు అన్నారు.

ఏ ప్రభుత్వం వచ్చిన వారందరి ఉద్దేశ్యం ఒక్కటేనని, ఆదివాసీలను ఆర్థికంగా అభివృద్ధి చెందనివ్వకూడదని, అందుకే ఆదివాసీలకు 100% ఉద్యోగాలు కల్పించకూడదని , ఆ విధంగానే నాణ్యమైన విద్య కూడా అందివ్వకూడదని , వ్యాపారం లాంటివి కూడా చేయానియకూడదని , అలాగే రూ.5 లక్షల పైబడి సబ్సిడీ లోన్స్ ఇవ్వకూడదని, ఇస్తే ఆదివాసులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని , ఆర్థికంగా అభివృద్ధి చెందితే రాజకీయ పార్టీల వైపు చూడారనే ఉద్దేశ్యంతో అన్ని విధాలా వారిని అణచివేసి బానిసలుగా చేసి, జి. ఓ లను చట్టాలను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వాలు ఆదివాసీల బ్రతుకులతో ఆటలు ఆడుకుంటున్నాయని, ఏజెన్సీ ప్రాంతాన్ని నాన్ ఏజెన్సీ ప్రాంతంగా మార్చాలని ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని వారు ఆరోపించారు.

## గ్రామఅభివృద్ధికి అందరి సహకారం అవసరం - సర్పంచ్ తిలక్



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, ఏప్రిల్ 24.** గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం సింగరాజుపాలెం గ్రామ సర్పంచ్ గద్దె తిలక్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. గ్రామ ప్రముఖుల సలహాలు సూచనలు పాటిస్తూ పాలన సాగిస్తున్నామన్నారు. గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు దొండపాటి బాబు మాట్లాడుతూ సింగరాజుపాలెం గ్రామం ఒక ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు అన్నారు. ప్రముఖ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సర్పంచ్ తిలక్ కృషి చేస్తున్నారని ఆయన సేవలను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ




**స్టాఫ్ రిపోర్టర్, అమలాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** జమ్మూకాశ్మీర్ దగ్గర పేహల్గాం లోయలో ఉగ్రవాది దాడిలో అసువులు బాసిన యాత్రికులకు సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తుల తో శాంతి ర్యాలీ నిర్వహించి మరణించిన 26 మందికి ఆత్మశాంతి చేకూరాలని ది అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గడియారం స్తంభం గాంధీ గారి విగ్రహం వద్ద శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాంబర్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల వినాయక రావు(గణేష్ ) సెక్రటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్,ట్రెజరర్ దొమ్మేటి సాయిబాబు,ముఖ్య సలహాదారులు నల్లా పవన్ కుమార్, కంచిపల్లి అబ్బలు,మోకా సుబ్బారావు, ఆశెట్టి ఆదిబాబు, వలవల శివరావు, అనుపోజు శ్రీను, నంద్యాల బుజ్జి, వర్రె బాబి, ద్వారంపూడి త్యనారాయణ రెడ్డి, నమ్మిన వీరబాబు, దేగల వెర్రయ్య,తేతలి సత్యనారాయణ రెడ్డి, మేడిచర్ల త్రిమూర్తులు, కరోజు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తాం.

### జగ్గిరెడ్డి నీ కలిసిన ముస్లింలు.

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 24 :**ముస్లింల సంక్షేమానికి వైసీపీ కట్టుబడి ఉందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయానికి జిల్లా అధ్యక్షులు హోదాలో తొలిసారిగా విచ్చేసిన జగ్గిరెడ్డిని మండపేట ముస్లిం మైనారిటీలు మర్యాదపూర్వకంగా కలిశారు. వైసిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రబ్బానీ, షేక్ ఆలీ ఖాన్ బాబా నేతృత్వం లో దు శాలువా తో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఇటీవల వైసిపి రాష్ట్ర పి ఏ సి సభ్యులు గా నియమితులైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఎప్పుడు ముస్లింలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి మైనార్టీలంతా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట వైసిపి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దిన్, మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ సాహెబ్, షాహస్తే హుస్సేన్, హర్షద్, సర్కార్, అమీర్ జాదా, హెచ్ఎంటీ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



# తాళ్లపూడిలో నిరసన ర్యాలీ

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 24:**కాశ్మీర్‌కు విహారయాత్రకు వెళ్లిన నిండు ప్రాణాలు ఉగ్రవాదుల దుశ్చర్యకు బలికావడం దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ నేపథ్యంలో, ఉగ్రవాదంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని తెలియజేస్తూ, అమరులైన వారికి సంఘీభావం తెలుపుతూ తాళ్లపూడిలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ఈ నిరసన ర్యాలీని నిర్వహించారు. తాళ్లపూడిలోని ముఖ్యమైన వీధుల గుండా కొవ్వొత్తులను చేతబట్టుకుని ఈ ర్యాలీ సాగింది. రాత్రి సమయంలో కొవ్వొత్తుల వెలుగులో శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పార్టీల కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్నవారు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీవ్రమైన నినాదాలు చేశారు. ముఖ్యంగా "ఖబర్దార్ ఖబర్దార్ పాకిస్తాన్ ఖబర్దార్" అంటూ పాకిస్తాన్‌ను హెచ్చరిస్తూ నినదించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న దేశాలపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం వెంటనే స్పందించి ఉగ్రవాదులను అంతమొందించాలని, వారికి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. అమరులైన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడుతూ భారత్ ఎల్లప్పుడూ శాంతిని కోరుకుంటుందని, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాలని చూస్తుందని, కానీ ప్రత్యర్థి దేశాలు మాత్రం వికృతమైన చర్యలకు పాల్పడుతున్నాయని ఖండించారు.



ఉగ్రవాదుల దాడులు హేయమైన చర్యలని అభివర్ణించారు. దేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా యావత్ భారతావని ఏకం కావాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని సమర్థంగా తిప్పికొట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు ఉద్ఘాటించారు.

## గుండె నొప్పితో ఉపాధ్యాయుడు మృతి



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 24.** గుండె నొప్పితో ఉపాధ్యాయులు మృతి చెందిన సంఘటన గోపాలపురం బీసీ కాలనీలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం దిరిసిపోం సుబ్బారావు (60) స్థానిక బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు పని చేస్తున్నారు. అయితే గుండె నొప్పి రావడంతో బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు అన్నారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి జి శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందంతో కలిసి వెళ్లి సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సుబ్బారావు 28 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారన్నారు. ఎంతోమంది విద్యార్థుల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. 2026 జూన్ కి ఆయన పదవీ విరమణ చేయనున్నారనీ ఈలోపే మృత్యువుగుండె నొప్పి రూపంలో తీసుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతిని కుటుంబానికి ఉపాధ్యాయుల వంతు సహాయంగా 25 వేల రూపాయలు అందించారు. ఇదిలా ఉంటే సుబ్బారావుకు ఇద్దరు కుమారులు వారు ఇరువురు ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటువంటి తరుణంలో సుబ్బారావు మరణం ఆ కుటుంబాన్ని మరింత కలతకు గురి చేసిందని పలువురు వాపోతున్నారు. సుబ్బారావు మరణంతో బీసీ కాలనీ శోక సముద్రంలో మునిగిపోయింది. వివాద రహితుడైన ఆయన మృతి అత్యంత బాధాకరం అని పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## ఉగ్రదాడిని ఖండించిన ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు రెవ.జుహాని



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 24 :** కాశ్మీర్లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రెవ.జుహాని హెలోనెన్ తెలిపారు. భారతదేశంలో భాషలు మతాలు సంప్రదాయాలు వేరైనా భారతీయులంతా ఒకటేనని ఆయన అన్నారు. ఉగ్రదాడులు పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు ఈ విధమైన దాడుల ద్వారా భారతదేశ ఐక్యతను మనోనిబ్బరాన్ని ఎవరూ చెదరగొట్టలేరని, భారతీయులపై దాడి చేసే ఉగ్రవాద సంస్థలను ఉపేక్షించకూడదని, వారిని పట్టుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఉగ్రవాదులు దాడిలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యజమానిని కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జుహాని హెలోనెన్ అన్నారు.భారతదేశంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉంటూ ఇలాంటి ఉగ్రవాద భావజాలాన్ని ఎదుర్కోవాలని,మానవుల ప్రాణాలు తీయడం అమానుషమని,ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి దాడులు భయాందోళనలకు గురిచేస్తున్నాయని అయితే మన కేంద్ర ప్రభుత్వం, రక్షణశాఖ ఇలాంటి ఉగ్రదాడులను ధీటుగా ఎదుర్కోగలవనే ఆశాభావాన్ని రెవ.జుహాని హెలోనెన్ వ్యక్తంచేశారు.

## ఉగ్రవాది దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ...

**అడ్డతీగల , పెన్ పవర్,ఏప్రిల్ 24:** మండల కేంద్రమైన అడ్డతీగల లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సీతపల్లి సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులు గ్రామస్తులు భారీగా పాల్గొని, ఈ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న

బిజెపి జిల్లా సెక్రెటరీ స్వప్న కుమారి మాట్లాడుతూ తమ ఉనికి కోసం అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న, ఉగ్రవాదులను తుద ముట్టించాలని,ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని స్వప్న కుమారి అన్నారు.

జమ్మూ కాశ్మీరులోని పహాలగాడ్ వద్ద పర్యాటకు లపై జరిగిన దాడిని నిరసిస్తూ, కూటమి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు

పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉగ్రవాదుల చేతిలో అశువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.



అడ్డతీగల టిడిపి మండల ప్రెసిడెంట్ జర్త.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తమ ఉనికిని చాటుకునేందుకు ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను హతమార్చారని,ప్రతి పౌరుడు ఈ దాడిని ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. తాటికొండ. రాజేంద్ర. కుప్పాల. జయరాం. బాతు.పండు. బాపనమ్మ. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో పవన్ సమావేశానికి హాజరైన తెలికిచెర్ల సర్పంచ్



**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, ఏప్రిల్ 24.** మంగళగిరిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు (చిట్టిబాబు) హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తూ అందరి మన్ననలను పొందుతున్న చిట్టిబాబు మంగళగిరిలో జరుగుతున్న సమావేశానికి ఎంపికై వెళ్లడం ఆనందదాయకమని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ రాజకీయాలకతీతంగా పనిచేస్తూ ఉత్తమ సర్పంచ్ గా సేవలందిస్తున్నారని కొనియాడారు. అటువంటి వ్యక్తి పాలనలో గ్రామం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు రుద్ర శ్రీనివాస్ ఉ న్నారు.

## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తాం.

- జగ్గీరెడ్డి నీ కలిసిన ముస్లింలు.

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 24 :**ముస్లింల సంక్షేమానికి వైసీపీ కట్టుబడి ఉందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. మండపేట విజయలక్ష్మి నగర్ లోని వైసీపీ కార్యాలయానికి జిల్లా అధ్యక్షులు హోదాలో తొలిసారిగా విచ్చేసిన జగ్గిరెడ్డిని మండపేట ముస్లిం మైనారిటీలు మర్యాదపూర్వకంగా కలిశారు. వైసిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రబ్బానీ, షేక్ ఆలీ ఖాన్ బాబా నేతృత్వం లో దు శాలువా తో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఇటీవల వైసిపి రాష్ట్ర పి ఏ సి సభ్యులు గా నియమితులైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఎప్పుడు ముస్లింలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి మైనార్టీలంతా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ మైనార్టీల సమస్యల



పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట వైసిపి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దిన్, మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ సాహెబ్, షాహస్తే హుస్సేన్, హర్షద్, సర్కార్, అమీర్ జాదా, హెచ్ఎంటీ అల్తఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సారిక రాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 24:**జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ మిత్రుడు సారిక శ్రీనివాస్ తండ్రి సారిక రాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమం పోలవరం మండలం, గూటాల గ్రామంలోని వారి స్వగృహంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా కార్యక్రమంలో పాల్గొని రాములుకి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వలవల బుల్లిరత్నం, బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.


## ఉగ్రవాది దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ...



**అడ్డతీగల , పెన్ పవర్,ఏప్రిల్ 24:** మండల కేంద్రమైన అడ్డతీగల లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సీతపల్లి సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కూటమి నాయకులు గ్రామస్తులు భారీగా పాల్గొని, ఈ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న

బిజెపి జిల్లా సెక్రెటరీ స్వప్న కుమారి మాట్లాడుతూ తమ ఉనికి కోసం అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న, ఉగ్రవాదులను తుద ముట్టించాలని,ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని స్వప్న కుమారి అన్నారు.

జమ్మూ కాశ్మీరులోని పహాలగాడ్ వద్ద పర్యాటకు లపై జరిగిన దాడిని నిరసిస్తూ, కూటమి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు

పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉగ్రవాదుల చేతిలో అశువులు బాసిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

అడ్డతీగల టిడిపి మండల ప్రెసిడెంట్ జర్త.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తమ ఉనికిని చాటుకునేందుకు ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను హతమార్చారని,ప్రతి పౌరుడు ఈ దాడిని ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. తాటికొండ. రాజేంద్ర. కుప్పాల. జయరాం. బాతు.పండు. బాపనమ్మ. కూటమి నాయకులు పాల్గొన్నారు.


## జడ్పీ సీఈవో కు అవార్డు ప్రధానం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 24 :**రాష్ట్ర స్థాయి పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి,పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా 2024-25 సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు సద్వినియోగములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రథమ స్థానంలో జిల్లాను నిలిపినందుకు ముఖ్య కార్యనిర్వహణాధికారి,జిల్లా ప్రజా పరిషత్, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ వి.వి.వి.ఎస్.లక్షణ రావు కు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో పంచాయతీ రాజ్ దినోత్సవం




**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 24 :** మండలంలోని 17 పంచాయతీలలో పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1994 పంచాయతీరాజ్ చట్టాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి,పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కలిసి పనిచేస్తున్నాయన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం పంచాయతీరాజ్ చట్టం పనిచేస్తుందన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన,స్పెషల్ ఆఫీసర్లు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా పంచాయతీలలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



# విద్య యువత భవిష్యత్తును నిర్ణయిస్తుంది -సర్పంచ్ అచ్చిబాబు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 24.** విద్య ద్వారా మాత్రమే మనిషి అనుకున్న లక్ష్యాలను సాధించగలరని మండలంలోని దొండపూడి గ్రామ సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు అన్నారు. గ్రామానికి చెందిన విద్యార్థి తురపాటి ఫ్రాన్సిస్ జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా దొండపూడి గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫ్రాన్సిస్ ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అత్యంత పేద కుటుంబంలో జన్మించిన ఈ విద్యార్థి చదువుల్లో రాణించి అత్యధిక మార్కులు సాధించడం ఆనందదాయకమన్నారు. ముందు ముందు మరిన్ని ఉన్నత చదువులు చదివి కుటుంబానికి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం రాజేష్, పోతిరెడ్డి నాగరాజు, సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంటుమెల్లి మైనారావు మరణంతో గోకవరంలో అలుముకున్న విషాద ఛాయలు

- ఘన నివాళులు అర్పించిన దళిత నాయకులు, పెద్దలు, యువకులు మహిళలు



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 24:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ అడిషనల్ ఫైనాన్స్ కమిషనర్ అయిన గోకవరం వాసి బంటుమెల్లి మైనారావు అనారోగ్య కారణాలతో గురువారం హైదరాబాదు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో గోకవరం గ్రామ దళితవాడల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా గోకవరం గ్రామ దళిత నాయకులు ,పెద్దలు, యువకులు, మహిళలు స్థానిక అంబేద్కర్ నగర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని బంటుమిల్లి మైనా రావు గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయనతో గ్రామస్తులకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పూర్వపు రోజుల్లో ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం పొంది తద్వారా దళితుల్లో చైతన్యాన్ని తీసుకురావడానికి మైనారావు ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన మానవ హక్కుల సంఘంతో పనిచేస్తూ ఎస్టీ ఎస్సీ ఉద్యోగుల రాష్ట్ర సంఘాలకు జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల ఎన్నో సమస్యలను పరిష్కరించారని ముఖ్యంగా అంబేద్కర్ గారి గురించి గానీ రాజ్యాంగం గురించి గానీ పెద్దగా అవగాహన లేని 70 వ దశకంలో ఆ ప్రాంతాల్లో కుల వివక్ష వెల్లూనుకుపోయిన రోజుల్లో గోకవరం గ్రామంలో ఆయన సొంత ఖర్చులతో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితుల్లో చైతన్యాన్ని నింపిన స్ఫూర్తి ప్రదాత మైనారావు అని అన్నారు .ఆకాశం అంత ఎత్తులో ఆయన కీర్తి ప్రతిష్టలు అందుకున్నారని ఆయనను కొనియాడారు.

# విద్యార్థుల కోసం పోరాటం.

- కేశవరం నిరాహార దీక్ష.
- స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని డిమాండ్.




**మండపేట. పెన్ పవర్ ఏప్రిల్ 24 :**వందలాది మంది విద్యార్థులు భవిషత్ కు సంబందించిన పాఠశాల ప్రహరీ గోడ నిర్మించాలని తాను ప్రజాస్వామ్య యుతంగా నిరాహార దీక్ష చేపడితే దాన్ని భగ్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారనీ కేశవరం కు చెందిన డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్టిఏ మహిళా చైర్మన్
వల్లూరి శ్రీవాణి పేర్కొన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్ష విరమించేది లేదని తేల్చి చెప్పారు. మండపేట మండలం కేశవరం గ్రామం లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మించాలని గత ఏడు రోజులుగా ఆమె రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. తొమ్మిది వేలకు పైగా ఓటింగ్ ఉన్న గ్రామంలో ఏ ఒక్కరూ మద్దతు ఇవ్వకపోయినా తను విద్యార్థులు పక్షాన నిలబడి దీక్ష చేస్తున్నానని ఆమె చెప్పారు. తనకు ఫోన్ కాల్ చేసి భయపెడుతున్నారని ఆరోపించారు. బెదిరించి దీక్ష భగ్నం చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారనీ ఆరోపించారు. తాను మాత్రం విరమించుకునేది లేదనీ స్పష్టం చేశారు. హై స్కూల్ ప్రహరీ గొడ నిర్మించే
వరకు తన దీక్ష కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. సుమారు 500 నుండి 600 మంది విద్యార్థులు చదువుకునే స్కూలు ప్రహరీ గోడ తక్షణమే నిర్మించాలని కోరారు.

# వైసీపీ ది నేర సంస్కృతి.. గోపికి విమర్శించే అర్హత ఎక్కడిది..!: టిడిపి శ్రేణులు



**పెనుమంత్ర(పోడూరు), పెన్ పవర్ ఏప్రిల్ -24:** వైసీపీలోనే నేర సంస్కృతి ఉందని, వార్డు మెంబర్ గా గెలవలేని వైసిపి నాయకుడు గుడాల గోపికి మాట్లాడే అర్హత లేదని టిడిపికి చెందిన పలువురు నాయకులు స్పష్టం చేశారు. పాలకొల్లులో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు ఆఫీస్ కార్యాలయంలో గురువారం పాలకొల్లు, యలమంచిలి పార్టీ అధ్యక్షులు కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలకొల్లు మండల పార్టీ కార్యదర్శి పాముల రజనీ కుమార్, పార్టీ రాష్ట్ర బీసీ విభాగ ప్రధాన కార్యదర్శి కడలి గోపి, మాజీ ఎంపీపీ దాసరి రత్నం రాజు తదితరులు మాట్లాడారు. ఇటీవల వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ మంత్రి రామానాయుడు పై గుడాల గోపి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ అవస్థవాలన్నారు . నాయకులు మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించే సంస్కృతి వైసీపీదే గానీ మాది కాదన్నారు. గత జగన్ ప్రభుత్వంలో మంత్రి రామానాయుడు పై 25 అక్రమ కేసులు బనాయించడంతోపాటు ఇతర నాయకులపైన కేసులు పెట్టలేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ టిడ్కో గృహాల వద్ద జరిగిన సభలో ఎటువంటి పదవులు ప్రోటోకాల్ లేని వైసిపి నాయకులు వేదిక పైకి ఎక్కి ప్రోటోకాల్ ఉండి అధ్యక్షత వహించాల్సిన రామానాయుడును, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ను వేదిక పైకి ఎక్కకుండా గెంటేసి ఎదుటి దాడి చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునా అన్నారు. తిరిగి ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారన్నారు.ఆనాడు జరిగిన సంఘటనపై ఈరోజు మా పై కేసులు పెడుతున్నారని గోపి చెప్పడం విడ్డూరంగా ఉందని మేము ఆనాడే కేసు పెట్టిన అధికారంలో ఉండి నమోదు కాకుండా తొక్కేశారని అప్పటి కేసును ఇప్పుడు పోలీసులు వెలికి దీశారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సభలోను మంత్రి రామానాయుడుకి మైక్ ఇవ్వకుండా అవమానపరిచిన విషయం ప్రజలకు తెలుసునన్నారు. ఇటీవల యలమంచిలి ఎంపీపీ ఎన్నికల సమయంలోనూ వైసీపీ నాయకులు దాడి చేశారన్నారు. మొదటినుంచి వైసీపీలో నేర చరిత్ర గల నాయకులు రాజకీయ ముసుగులో అక్రమ సంపాదనకు పాల్పడ్డారని అందుకు నిదర్శనం ఇటీవల క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ ముఠాలో మీ నాయకుడే ఉన్నాడని తెలిపారు. ఇది మేం చెబుతున్నది కాదని స్వయంగా పోలీసులు దాడి చేసిన సమయంలో 10 సెల్ ఫోన్లు, రెండు లాప్టాప్ లు, నగదు, కారుతో సహా పట్టుబడిన ముఠాలోని వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. అటువంటి నాయకుడు వలన వేలాది మంది యువత జీవితాలు బెట్టింగుకు బలైపోతున్నాయని, అందుకు తాజాగా ఓ యువకుడు ఉరి వేసుకున్న సంఘటన వివరించారు. మీ పార్టీలో నాయకుడు బెట్టింగ్ కార్యకలాపాలను పదేళ్లుగా నిర్వహిస్తున్నాడని, లక్షలాది రూపాయలు సంపాదించాడని పోలీసులే తెలిపారు. రౌడీయిజం,గుండా ఇజం, దౌర్జన్యం, కక్షలు, సెటిల్మెంట్లు అసాంఘిక కార్యకలాపాలతో చలామణి అయ్యే అటువంటి నాయకులను వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నేర ప్రవృత్తి గల పార్టీలో చలామణి అవుతున్న గోపి కి రామానాయుడు గురించి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి విశ్రాంతి లేకుండా మంత్రి రామానాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని అందుకు వందల కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. ప్రధానంగా పెద్ద ఎత్తున సీసీ రహదారులు, డ్రైన్లు, మంచినీటి పథకం పనులు, రైతులకు పంట, మురుగు కాలువల వెంబడి గ్రావెల్ రహదారులు, మట్టి తవ్వకం పనులు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మరీ ముఖ్యంగా ఎనిమిది కోట్లతో గోదావరి ఏటిగట్టు పనులు, 14 కోట్లతో దమయ్య పర్తి మురుగు కాలువ పనులు ఇలా ఎన్నో పనులు జరుగుతున్నాయి అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు వార్వలేకపోతున్నారన్నారు. టిడిపి నాయకులు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, సాగ సత్యనారాయణ, బిరుదుకోట శేఖర్, కొల్లు పవన్, పాలవలస తులసిరావు, అందే కోటి వీరభద్రం, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ బి. వినోద్...



**అడ్డతీగల,పెన్ పవర్,ఏప్రిల్ 24:** మండల కేంద్రమైన అడ్డతీగల దేవి గుడి సెంటర్ మరియు సీతపల్లి సెంటర్ నందు గురువారం సాయంత్రం అడ్డతీగల ఎస్ఐ బి.వినోద్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు, ఎస్ఐ బి.వినోద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పు అని ఎస్ఐ సూచించారు, అలాగే గంజాయి, సారాయి వంటివి రవాణా చేసిన సారాబట్టీలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటున్నామన, గ్రామస్తులు ఆవులను సంరక్షించకుండా వదిలేయడం వల్ల ఆవులురోడ్లు మీద పడుకోవడం వలన వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు అని ఎస్ఐ వినోద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వాహనదారులు అడ్డతీగల పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 24:**విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) చైర్ పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ రాజబాబు పర్యవేక్షణలో మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ఎస్ జే ఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు తమ సమస్యలపై ఆయనకు వినతి పత్రాలు అందజేశారు.వివిధ సమస్యల ద్వారా ఆరు రకాల అర్జీలు అందాయన్నారు. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆయన సూచించారు. విద్యుత్ మీటర్ రీడింగ్‌లను సకాలంలో తీయాల్సి ఉందన్నారు. సమస్యలను స్థానిక అధికారులు పరిష్కరించనప్పుడు తగిన ఆధారాలతో తమ దృష్టికి లిఖితపూర్వకంగా తీసుకురావాలన్నారు. అనంతరం చెముడులంక




గ్రామంలో గల శ్రీ శిరిడి సాయి విద్యానికేతన్ నందు విద్యార్థులకు విద్యుత్ సంస్థలపై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నెంబర్ ఫైనాన్స్ సుబ్బారావు, స్వతంత్ర సభ్యులు మురళీకృష్ణ, డిఇ టెక్నికల్ అమలాపురం విజయనంద్, డిఇ ఆపరేషన్ రామచంద్రపురం కే రత్నాలరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఆలమూరు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# దగ్గరుండి రోడ్డులో ఉన్న గోతులను పూడ్చి పెట్టించిన సీఐ వరప్రసాద్





## పలువురు అభినందనలు

**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఏప్రిల్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో అద్దర వీధి వద్ద అంతర్రాష్ట్ర రహదారికి పెద్ద గుంత ఏర్పడింది. ఈ మార్గం గుండా ప్రయాణించేటప్పుడు వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం అధికంగా ఉంది. దీంతో అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల సిఐ వరప్రసాద్ స్పందించి స్టేషన్ ఎస్ఐ అప్పల సూరితో కలిసి దగ్గరుండి ట్రాక్టర్లతో మట్టిని తెప్పించి జెసిబి తో గోతిని పూడ్పించారు. దీంతో పలువురు సీఐ వరప్రసాద్, ఎస్సై అప్పలసూరిలను అభినందిస్తున్నారు.

# పది పరీక్ష ఫలితాలలో సిద్ధార్థ విజయభేరి



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 24:**2025 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణతతో విజయభేరి మోగించిందని స్కూల్ అధినేత కె.ముల్లారావు గురువారం తెలిపారు. ఇందులో మండల ప్రథమ స్థానం ఎస్.కీర్తి భావన-590, ద్వితీయ స్థానం పి.పృధ్వినాథ్-588 మార్కులతో సాధించారు. అలాగే మండలంలో నాల్గవ స్థానంలో బి.సుజిత -585, ఎస్.ఎస్.సత్య శృతి- 585 మార్కులతో దక్కించుకున్నారు. అలాగే 550 పైగా మార్కులు సాధించిన వారు %-% 60 మంది, 500 పైగా మార్కులు సాధించిన వారు %-% 138 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. దీంతో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శ్రీ సిద్ధార్థ డైరెక్టర్ ముల్లారావు అభినందనలు తెలియజేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను అభినందించి ఆయన సత్కరించారు.

# ఆర్తమూరు లో పంచాయితీ దినోత్సవం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 24 :**పంచాయితీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం అర్తమూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి గ్రామసభలో పాల్గొన్నారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అర్తమూరు వేణుగోపాల స్వామి దేవస్థానం అధ్యక్షులు చిర్ల రామన్న, గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చిర్ల వెంకట రెడ్డి, 10వ వార్డు సభ్యులు చిర్ల చంద్రా రెడ్డి, 11వ వార్డు సభ్యులు పట్నాల సత్యనారాయణ గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీ బీజేపీ ఛీఫ్ కోసం పోటీ..

**విజయవాడ , ఏప్రిల్ 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ స్థాయిలో పోటీ నెలకొంది. కూటమి అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలోనూ ఏపీ ఇంపార్టెన్స్ పెరిగింది. అమరావతి, పోలవరం నిర్మాణాలకు ప్రాధాన్యత దక్కుతోంది. ఈ కారణాలతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి గతంలో కంటే ప్రాముఖ్యమైందిగా మారిపోయింది. అందుకే ఈసారి ఎన్నడూ లేనంతగా ఆ పదవి కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రంలో ,కేంద్రంలో తమకున్న పలుకుబడి దృష్ట్యా ఎవరికీ వారు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికే మరోసారి ఆ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో కీలక పదవికి ఆమెను తీసుకు వెళ్లాలని భావించినా 2024 ఎన్నికల సమయంలో కీలకంగా ఆమె వ్యవహరించడం ఎన్టీఆర్ కుమార్తె అనే సెంటిమెంట్ ప్రజల్లో ఉండడం టిడిపి నేతలు, జన సైనికులు కూడా ఆమెతో గౌరవంగా ఉండడం పార్టీకి కలిసి వస్తుందని కేంద్ర స్థాయి నేతలు భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని పనితీరు మరోసారి కలిసి వచ్చే ఛాన్స్ ఉంది. ఇటీవలే ఆమె కుటుంబంతో నారా కుటుంబం కూడా కలిసిపోయిన పరిస్థితులు బేరీజు వేసుకుని పురందేశ్వరికే మరికొంత కాలం పార్టీ బాధ్యతలు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీలోని ఒక వర్గం భావిస్తోంది. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల్లో విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనాచౌదరి ఒకరు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరిన ఆయన అప్పటి నుంచి పార్టీకి నమ్మకంగా పని చేస్తూ వస్తున్నారు. ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తి కావడంతోపాటు కేంద్ర స్థాయిలో పలుకుబడి కూడా గట్టిగానే ఉంది. 2024 ఎన్నికల్లో చాలా కీలకంగా వ్యవహరించిన ఆయనకు టిడిపి హైకమాండ్‌తో కూడా దగ్గర పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల వైసీపీలో నుంచి బయటికి వచ్చిన

ఒక కీలక నేత ఆ నిర్ణయం తీసుకునేలా చక్రం తిప్పింది సుజనా చౌదరే అని త్వరలోనే ఆ వ్యక్తి బిజెపిలో చేరతారని ఏపీ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉన్నా సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పినట్లయితే పార్టీని బలోపేతం చేసేలా కీలక వ్యక్తులను ప్రముఖులను పార్టీ వైపు ఆకర్షించేలా చేయగల సమర్థత సుజనా చౌదరికి ఉందని ఆయన వర్గం చెబుతూ వస్తోంది. సుజనా చౌదరి కూడా ఆ దిశగా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న సంకేతాలు అందుతున్నాయిబిజెపి ఈసారి రాయలసీమనేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్ట పెట్టాలంటే అది దక్కేది విష్ణువర్ధన్ రెడ్డికే. ఇప్పటికే ఆ దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేశారాయన. యువనేత కావడం ప్రత్యర్థులకు సీరియస్‌గా సమాధానం చెప్పడం పార్టీకి విధేయుడుగా ఉండడం ఇవన్నీ ఆయనకి కలిసి వచ్చే అంశాలు కాగా.. కాస్త దూకుడు స్వభావం చిక్కులు తెచ్చి పెడుతూ ఉంటుంది. కానీ ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తన వంతు ప్రయత్నం ఆయన ముమ్మరంగా చేస్తున్నారు బీజేపీ కేంద్ర నాయకత్వం వద్ద అత్యంత పలుకుబడి గల వ్యక్తి. కేంద్ర విధానాలపైన రాష్ట్ర సమస్యలపైన లోతైన అవగాహన ఉన్న వ్యక్తి ఈయనే. 2024 ఎన్నికలకు ముందే ఏపీకి షిఫ్ట్ అయిన జీవీఎల్ నరసింహరావు కొంతకాలం పాటు వైజాగ్‌కు మాత్రమే పరిమితం అయిపోయారు. ఇప్పుడు మారిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. పైపెచ్చు మొదటి నుంచి బిజేపీతోనూ సంఘ్ పరివార్‌తోనూ లోతైన సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తిగా జివిఎల్ బిజెపి కేంద్ర నాయకత్వం దృష్టిలో గుడ్ లుక్స్‌లో ఉన్నారు. బిజెపి రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న సమయంలోనూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉంది. వివాదరహితుడు కావడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన నాయకుడిగా ఉన్న పేరు అందరితో కలిసిపోయే మనస్తత్వం మాధవ్‌కు ప్లస్ పాయింట్స్. మంచివాడు సమర్ధుడు అనే పేరు ఉన్నా మిగిలిన వారితో పోలిస్తే కేంద్ర నాయకత్వం దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు పదవి కోసం ఆ స్థాయిలో లాబీయింగ్ చేయగలడా అనే దానిపై పదవి దక్కుతుందా లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ప్రధానంగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వ్యక్తులు వీరే. వీళ్ళే కాకుండా క్షత్రియ సామాజిక వర్గం నుంచి విష్ణుకుమార్ రాజు లాంటివాళ్ళు లైన్‌లోనే ఉన్నా ఇప్పటికే ఆ సామాజిక వర్గానికి కేంద్రమంత్రి పదవి ఇచ్చారు. కాబట్టి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది డౌటే. ఏదైనప్పటికీ గతంలో ఎన్నడూ లేనంతగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం తీవ్రమైన పోటీ అయితే నెలకొని ఉంది. పైన చెప్పిన పేర్లలో ఒకరిని కేంద్ర అధినాయకత్వం గుర్తిస్తుందా లేక మరొక అనూహ్యమైన పేరును తెరపైకి తెస్తుందా అనేది చూడాలి.

# నాటకాల రాయుడికి చెక్...

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24, పెన్ పవర్: 333.**
వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నాయకత్వం దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తున్నట్లు వైసీపీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కేంద్ర కార్యాలయం నుంచి ఈ ఉత్తర్వులు రావడంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని అర్థమవుతుంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు దువ్వాడపై వరసగా ఫిర్యాదులు రావడంతోనే శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రకటనలో తెలిపింది. అయితే ఇది ఒక నాటకంగా ప్రత్యర్థి పార్టీలు చెబుతున్నాయి. ఎప్పుడో తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి కూడా దువ్వాడను తప్పిస్తేనే జనం నమ్ముతారంటున్నారు.. గతంలోనూ ఎమ్మెల్సీ అనంతబాబు విషయంలోనూ ఇదే జరిగిందన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనలో నాడు అనంతబాబు జైలుకు వెళ్లారు. నిందితుడిగా చేర్చిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దళిత వ్యక్తిని చంపడమే కాకుండా తన కారులోనే పార్శిల్ చేసి ఇంటికి తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించిన వైనం అప్పట్లోనే సంచలనం కలిగించింది. అయితే అనంతబాబుపై పార్టీ పరంగా చర్యలు తీసుకున్న వైసీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి మాత్రం వేటు వేయలేకపోయింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పనిచేయకపోవడంతో ఆ ఘటన పార్టీ ఓటమికి ఒక కారణంగా మారిందనే చెప్పాలి. ఇక దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం కొత్తగా జరగట్లేదు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతు ఇది. దాదాపు ఏడాది కాలం నుంచి ఈ డ్రామా నడుస్తుంది. దువ్వాడ శ్రీనివాస్ భార్య వాణి, ఇద్దరు కుమార్తెలు ఆయన ఇంటివద్ద ఆందోళనకు దిగారు. .దువ్వాడ శ్రీనివాస్ తో వాణి వివాహమయింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయితే గత కొంత కాలం నుంచి ఇద్దరూ విడిపోయి ఉంటున్నారు. దువ్వాడ శ్రీనివాస్ గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అంతకు ముందు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. ఓటమి



పాలు కావడంతో ఆయనకు వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. తర్వాత 2024 ఎన్నికల్లో టెక్కలి సీటును కూడా దువ్వాడ శ్రీనివాస్ కే జగన్ కేటాయించారు. దీంతో పాటు మాధురి అనే మహిళతో బయట చక్కెర్లు కొడుతున్నారు. అయినా సరే ఇప్పటి వరకూ పార్టీ చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీలో రచ్చ మొదలయింది. ఇది టెక్కలిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రచ్చ అయింది. పార్టీకి కూడా తలనొప్పిగా మారింది. ఒక ఎమ్మెల్సీగా ఉండి భార్యకు విడాకులు ఇవ్వకుండా దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నారని ఆయన భార్య వాణి ఆరోపిస్తున్నారు. ఆమె ట్రాప్ లో పడి తమను పూర్తిగా వదిలేశారంటున్నారు.

గత కొంతకాలంగా దువ్వాడ శ్రీనివాస్, మాధురి కలసి టూర్లు చేస్తున్నారు. అయినా పార్టీ పట్టించుకోలేదు. తిరుమలలోనూ ఫొటో షూట్ వివాదంగా మారింది. అయినా చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తాజాగా ఆయనపై సస్పెన్షన్ వేట వేయడం డ్రామాగానే చూడాల్సివస్తుందని, పార్టీకి ఉత్తరాంధ్రలో జరుగుతున్న డ్యామేజీని కాపాడుకోవడానికే ఇప్పుడు సస్పెన్షన్ వేటు వేశారంటూ కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. అందులో నిజం కూడా ఉంది కదా?

# ఏపీలో మండుతున్న సూరీడు

**కర్నూలు, ఏప్రిల్ 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. ఈ సీజన్‌లో ఎన్నడూ లేని స్థాయిలో నంద్యాల జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం నంద్యాల జిల్లా గోనవరంలో 44 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే అత్యధికమని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వైఎస్సార్ జిల్లాలో 28, నంద్యాల 22, ప్రకాశం జిల్లాలో 17, పల్నాడు 14, కర్నూలు జిల్లాలోని పదిచోట్ల 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని 30 మండలాల్లో తీవ్రవడగాలులు, 29 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండటం, ఎండవేడిమి నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచించారు. ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు పైగా నమోదవుతున్న నేపథ్యంలో వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ పనుల కోసం బయట తిరిగే వారు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాలుల నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిమ్మరసం, పండ్లరసాలు, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ వంటివి




తీసుకోవాలని చెప్తున్నారు. వేసవి సీజన్‌లో దొరికే పుచ్చకాయ, కర్బూజా వంటి పండ్లతో పాటుగా కీరదోస, బత్తాయి, ద్రాక్ష, పైనాపిల్ ఎక్కువగా తీసుకోవాలని చెప్తున్నారు. వీటిలో నీటిశాతం అధికంగా ఉంటుందని.. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడతాయని వివరిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదని.. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. వడదెబ్బ ఎవరికి తగులుతుందంటే.. ఎండాకాలంలో వడదెబ్బ ఫలానా వయసు వారికే తగులుతుందని చెప్పడానికి వీలులేదు. ఎవరికైనా తగలవచ్చు. అయితే శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణులతో పాటుగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. సెలవుల సీజన్ కావటంతో శుభకార్యాలు, విహార యాత్రలకు ఎక్కువగా వెళ్తుంటారని, ఈ సమయాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని.. వేపుళ్లు, జంక్‌ఫుడ్, మద్యం, మాంసాహారం తక్కువగా తీసుకుంటే మంచిదంటున్నారు. తీవ్రమైన తలనొప్పి, వికారం, వాంతులు, రక్తపోటులో తగ్గుదల వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## పెరుగుతున్న బంగారం ధరతో...
# స్వర్ణకారుల అవస్థలు

**రాజమండ్రి , ఏప్రిల్ 24, పెన్ పవర్:** బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. బంగారం ధర ఆకాశాన్నంటుండటంతో మధ్యతరగతి ప్రజలు బంగారు వైపు చూసేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా బంగారు వస్తువులు చేయించుకోవడానికి గోల్డ్ స్మిత్ వర్కర్స్ దగ్గరికి రావడం మానేశారు. దీంతో ఉన్న వ్యాపారం పోయి గోల్డ్ స్మిత్ వర్కర్లు డీలాపడ్డారు. ప్రస్తుతం తమ పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు స్వర్ణకారులు. స్వర్ణకారులు సాధారణంగా బంగారం, వెండి తోపాటు ప్లాటినం వంటి లోహాలను ఉపయోగించి ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులను డిజైన్ చేయడం, క్రాఫ్టింగ్ చేయడం, మరమ్మతు చేయడం, సవరించడం వంటి పనులను చేపడతారు. ఒక బంగారు వస్తువు తయారు చేయాలన్నా.. వస్తువు రీప్లేస్‌మెంట్ చేయాలన్న చాలా నిశిత దృష్టి అవసరం. అలాంటి స్వర్ణకారుడు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మెయిన్ రోడ్ లో 700కి పైగా బంగారు షాపులు ఉన్నాయి. ఇందులో వందలాది మంది స్వర్ణకారులు పనులు చేసుకుంటున్నారు. తాజాగా పెరిగిన బంగారం ధరలతో బంగారం కొనుగోలు చేయలేక మధ్యతరగతి వారు కూడా కనీసం షాపులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే మమ్మలను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు బంగారు ఆభరణాలు తయారు చేయడానికి తమ వద్దకు రాక పనులు లేక స్వర్ణకారులు షాపులు వెలవెలబోతున్నాయి. స్వర్ణకారుల షాపుల వద్ద పనులు లేక కొన్ని షాపులు మూసేస్తే మరికొన్ని షాపుల వద్ద ఖాళీగా పనిలేక నిరాశతో ఉన్నారు. బంగారు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు మునుపటి కంటే తక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. తత్ఫలితంగా, స్వర్ణకారులు ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి అంటున్నారు. చాలా మంది చేతి వృత్తులవారి జీవితాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ స్వర్ణకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో స్వర్ణకారులకు లోన్లు రాక.. ఇటు పనులు లేక కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని వాపోతున్నారు. బంగారం ధర పెరుగుదలతోపాటు.. పెద్ద పెద్ద లగ్జరీష్ బంగారం షాపులు వచ్చేయడంతో పనులు బాగా తగ్గిపోయిని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని ఏదైనా భృతి ప్రకటించాలని కోరుతున్నారు రాజమండ్రి స్వర్ణకారులు. తూర్పుగోదావరి జిల్లాలో ఒక రాజమండ్రిలోనే వెయ్యి మందికి పైగా స్వర్ణకారులు ఈ సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఇక చుట్టుపక్కల స్వర్ణకారులైతే మరొక 3,000 నుంచి 4,000 మంది వరకు ఉంటారు. పూర్వపు ఉమ్మడి గోదావరి జిల్లాలో దాదాపు వేలాది మంది స్వర్ణకారులు పరిస్థితి ఇలాగే ఉందని అంటున్నారు. ఆభరణాల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఈ వృత్తికి ప్రాధాన్యత తగ్గడం.. మరోవైపు బంగారు ఆభరణాలు రేటు అధికమవడం.. వెరసి సామాన్య స్వర్ణకారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.

# ఏప్రిల్ 28న విశాఖ మేయర్ ఎన్నిక

**విశాఖపట్టణం, ఏప్రిల్ 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు వైసీపీని వీడుతున్న సంగతి తెలిసిందే. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి జంప్ అవుతూ ఉండటంతో ఇప్పటికే పలు కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను వైసీపీ కోల్పోయింది. తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ వైసీపీ చేజారింది. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నిసాపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో కదిరి మున్సిపాలిటీని కూడా వైసీపీ కోల్పోయింది. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి 25మంది కౌన్సిలర్లు హాజరు కాగా.. ఛైర్ పర్సన్‌తో పాటు వైసీపీ 11మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కోరం ఉండటం... హాజరైన మొత్తం 25మంది అవిశ్వాసానికి మద్దతివ్వడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కదిరి మున్సిపల్ ఆఫీసు వద్ద పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు కదిరి మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో టీడీపీ శ్రేణులు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.. ప్రజాస్వామ్యయుతంగానే అవిశ్వాసం జరిగిందన్నారు. కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నిసా అవినీతికి పాల్పడ్డారని.. కదిరిలో అభివృద్ధి లేదని ఆరోపించారు. అందుకే వైసీపీ కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారన్న కందికుంట వెంకటప్రసాద్.. కదిరి అభివృద్ధి కోసమే అవిశ్వాసం పెట్టినట్లు తెలిపారు. త్వరలో అందరికీ ఆమోదకరంగా ఉండేలా మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటామని వెల్లడించారు. మరోవైపు విశాఖపట్నం మేయర్ పీఠం వైసీపీ చేజారిన సంగతి తెలిసిందే. విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఇటీవల నెగ్గింది. దీంతో హరి వెంకట కుమారిని మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని అందులో పేర్కొంది. విశాఖ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 2/3 వంతు సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో తీర్మానం నెగ్గింది. 110 మంది సభ్యుల్లో 74 మంది తీర్మానానికి మద్దతుగా ఓటేశారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గగా.. విశాఖ మేయర్ పదవి నుంచి హరి వెంకట కుమారిని తొలగిస్తూ ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. మరోవైపు విశాఖ మేయర్ పదవికి ఏప్రిల్ 28న ఎన్నిక నిర్వహించనున్నారు.

# అలా అయితే ఎలా.. తమ్ముళ్ల ఆవేదన

**విజయవాడ, ఏప్రిల్ 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా ఒకింత అసహనంతో ఉన్నారు. కూటమి ద్వారా అధికారంలోకి వచ్చినప్పటికీ రాజ్యసభ స్థానాల విషయంలో తలవొగ్గి ఉండటం ఎందుకన్న ప్రశ్న తలెత్తుతుంది. రాజ్యసభకు టీడీపీలో తక్కువ స్థానాలు ఉన్నప్పటికీ ఖాళీ అయ్యే ప్రతి స్థానం కమలం ఖాతాలో పడిపోతే ఇక మనకు వచ్చేది ఎప్పుడంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ క్యాడర్ ఇదే రకమైన ప్రశ్నలు వేస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి ఏర్పాటయినందున అనేక మంది తమ స్థానాలను త్యాగం చేశారు. అదేసమయంలో చాలా మంది సీనియర్లను పోటీకి దూరంగా పెట్టారు. అయితే వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పడంతో ఎక్కువ మంది రాజ్యసభ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. టీడీపీలో చాలా మంది సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు దక్కకపోయినా కూటమి విజయం కోసం పనిచేశారు. తమకు సుదీర్ఘకాలంగా ఉన్న పరిచయాలను కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రయత్నించారు. అంతే కాదు.. నియోజకవర్గంలో తమ పట్టు కోల్పోతామని తెలిసినా పార్టీ కోసం వారు కష్టపడి పనిచేశారు. అనేక మంది కొత్త వారికి, యువకులకు అవకాశం ఇవ్వడంతో సీనియర్ నేతలకు టిక్కెట్లు దొరక్కుండా పోయాయి. అయినా అసంతృప్తి లోపల ఉన్నా ఎక్కడా బయటపడకుండా క్యాడర్ కు సర్దిచెప్పి ఎన్నికల్లో విజయం కోసం పాటుపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని వారు నమ్మకం పెట్టుకున్నారు. అందుకే గత ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు. గతంలో వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినా అందులో రెండింటిలో మాత్రమే టీడీపీ నిలబెట్టింది. రెండింటిలోనూ ఒకటి రాజీనామా చేసి వచ్చిన బీద రవిచంద్ర యాదవ్ కు తిరిగి పదవి ఇచ్చింది. అలాగే మరో రాజ్యసభ పదవి యువకుడైన సానా సతీష్ కు ఇచ్చారు. దీంతో నాడు కూడా సీనియర్ నేతలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయి. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము కష్టించి పనిచేసినా తమ కష్టాన్ని పార్టీ నాయకత్వం గుర్తించలేదన్న అసహనం కొందరు వ్యక్తంచేశారు. పెద్దల సభలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన సమయంలో ఇలా ఒత్తిడులకు తలొగ్గి బీజేపీకి అన్నిస్థానాలను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. కేవలం అమరావతి, పోలవరం నిర్మాణం కోసం పదవులను పణంగా పెట్టడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. బీజేపీకి ఏపీలో ఉన్న బలం తక్కువేనని తెలిసినా అది అడిగిన వెంటనే ఒప్పుకుని సొంత పార్టీ నేతలను రాజకీయంగా దూరం పెట్టేందుకు పార్టీ అగ్రనాయకత్వం చేస్తున్న పనిని పలువురు తప్పుపడుతున్నారు. ఏపీనుంచి కాకుండా తమిళనాడుకు చెందినవారికి రాజ్యసభ పదవి ఇస్తే ఏ రకమైన సంకేతాలు వెళతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మన అవసరం వాళ్లకు ఉందని, దానిని ఆలోచించి పదవుల విషయంలో త్యాగరాజులు కావద్దన్నసూచనలు వెలువడుతున్నాయి.

ఆర్సీబీ చేసినట్టు చేస్తే మనం ప్లే ఆఫ్స్‌కు చేరొచ్చు..

# సన్ రైజర్స్‌కు హెడ్ కోచ్ సలహా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ కథ దాదాపుగా ముగిసింది. బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ చేతిలో ఘోరంగా ఓడిపోవడంతో ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా పోయినట్టే. కమ్మిన్స్ సేన ప్లే ఆఫ్స్ కు చేరాలంటే ఇకపై అద్భుతంగా జరగాల్సిందే. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్ ల్లో రెండు మాత్రమే గెలిచిన సన్ రైజర్స్.. మిగిలిన ఆరు మ్యాచ్ ల్లో విజయం తప్పనిసరి. అంతేకాదు నెట్ రన్ రేట్ బాగా పడిపోవడంతో ఇకపై ప్రతి జట్టును భారీగా ఓడించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న కాంపిటీషన్ లో ఇలా జరగడం దాదాపు అసాధ్యం. అయితే ప్లే ఆఫ్స్ కు వెళ్లాలంటే సన్ రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి ఒక సలహా ఇచ్చాడు. సన్ రైజర్స్ జట్టుతో పాటు ఫ్యాన్స్ దాదాపుగా ఆశలు వదిలేసుకున్నప్పటికీ వెటోరి మాత్రం తమ జట్టు ప్లే ఆఫ్స్ కు వెళ్తుందని ధీమా వ్యక్తం చేశాడు. ఈ సీజన్ లో పాయింట్ల పట్టికలో టాప్ 4 లో నిలిచే అవకాశం ఉందని తెలిపాడు. సన్ రైజర్స్ ఆశలు వదులుకోవాల్సి అవసరం లేదని జట్టులో ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నాడు. వెటోరి మాట్లాడుతూ.. " గత సీజన్ లో RCB అద్భుతంగా ఆడింది. ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించిందనుకున్న తరుణంలో వరుసగా

గెలిచి ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఆ జట్టు నుంచి మనం కొంత ప్రేరణ పొందితే ప్లే ఆఫ్స్ కు వెళ్లొచ్చు". అని ముంబై ఇండియన్స్ తో మ్యాచ్ ఓడిపోయిన తర్వాత విలేకరుల సమావేశంలో వెట్టోరి అన్నారు. గత సీజన్‌లో తొలి 7 మ్యాచ్ ల్లో ఒకటే మ్యాచ్ గెలిచిన ఆర్సీబీ ఆ ఆతర్వాత తమ చివరి 6 లీగ్ మ్యాచ్ ల్లో విజయం సాధించి 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ కు చేరుకున్నారు. సన్ రైజర్స్ తమ తదుపరి మ్యాచ్ శనివారం (ఏప్రిల్ 24) చెన్నై సూపర్ కింగ్స్ తో ఆడనుంది. రెండు జట్లకు ఈ మ్యాచ్ డూ ఆర్ డై. గెలిచిన జట్టు మాత్రమే టోర్నీలో నిలుస్తుంది. ఓడిపోతే మెగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత సీజన్ లో ఫైనల్ కు వెళ్లి రన్నరప్ గా నిలిచిన కమ్మిన్స్ సేన.. ఈ సీజన్ లో గాడిలో పడతారో లేదో చూడాలి.

# పాకిస్తాన్ తో క్రికెట్ మ్యాచులు అన్నీ రద్దు : ఎక్కడా కూడా ఆడేది లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధం తర్వాత.. బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నది. పాకిస్తాన్ తో ఇక నుంచి క్రికెట్ మ్యాచులు ఆడేది లేదని స్పష్టం చేసింది. తటస్థ వేదికలపైన కూడా పాక్ తో మ్యాచ్ లు ఆడేది లేదని.. ఇది ఫైనల్ అని తేల్చి చెప్పింది బీసీసీఐ. అది వరల్డ్ కప్ అయినా.. ఇంకే సిరీస్ అయినా.. పాకిస్తాన్ తో ఫేస్ టూ ఫేస్ క్రికెట్ మ్యాచ్ ఇక ఉండదు.. ఉండబోదు అని స్పష్టం భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు.. బీసీసీఐ. ప్రస్తుతం పాక్ తో.. ఇండియా ఇతర దేశాల్లో ఆడుతుంది.. ఇక నుంచి అలాంటి వేదికపై కూడా ఆడేది లేదని.. ఇందులో రాజీ పడేది లేదని కూడా వెల్లడించింది బీసీసీఐ. భారత్ చివరిసారిగా 2008లో పాకిస్తాన్ దేశం వెళ్లి.. అక్కడ మ్యాచ్ లు ఆడింది. ఆ తర్వాత రెండు దేశాలు ఫేస్ టూ ఫేస్ ఆడలేదు. ఐసీసీ వరల్డ్ కప్ లాంటి మ్యాచుల్లోనూ.. ఇతర దేశాల్లో ఆడుతూ వచ్చింది. ఇక నుంచి పాకిస్తాన్ తో ఎలాంటి మ్యాచులు ఆడకూడదని బీసీసీఐ నిర్ణయించింది. ఐసీసీ నిర్వహించే సిరీస్ ల విషయంలో ఆడాలా వద్దా అనేది.. భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఉంటుందని.. ప్రభుత్వం అనుమతి ఇస్తే అప్పుడు ఆలోచిస్తామని అంటోంది బీసీసీఐ. పాకిస్తాన్ ఎలాంటి దేశమో ఐసీసీకి కూడా తెలుసు అని స్పష్టం చేస్తోంది బీసీసీఐ. ఐసీసీ సిరీస్ విషయంలో ఆయా సందర్భాన్ని బట్టి.. ప్రభుత్వం నిర్ణయం ఆధారంగా పాకిస్తాన్ తో క్రికెట్ మ్యాచ్ ఆడాలా వద్దా అనేది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది బీసీసీఐ.

# సచిన్ తనయుడ్ని మా అబ్బాయి యువీ వద్దకు పంపండి... 3 నెలల్లో ఏ రేంజికి వెళతాడో చూసుకోండి

- కెరీర్ పరంగా ఇంకా వెనుకబడే ఉన్న సచిన్ అనయుడు అర్జున్ టెండూల్కర్
- ఇప్పటికీ ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి!
- యువీ శిక్షణలో అర్జున్ మరో క్రిస్ గేల్ అవుతాడన్న యోగరాజ్ సింగ్
- గతంలో అర్జున్ కు తాను శిక్షణ ఇచ్చానని గుర్తుచేసిన యువీ తండ్రి
- ఆ తర్వాత మొదటి రంజీలోనే అర్జున్ సెంచరీ కొట్టాడని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ క్రికెట్ భవిష్యత్తుపై భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తండ్రి, కోచ్ యోగరాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అర్జున్ తన బ్యాటింగ్ పై మరింత దృష్టి సారిస్తే, విధ్వంసకర బ్యాటర్ క్రిస్ గేల్ 2.0 స్థాయికి చేరుకోగలడని ఆయన అభిప్రాయపడ్డారు. సరైన శిక్షణ, మార్గనిర్దేశకత్వంతో అర్జున్ లోని బ్యాటింగ్ సామర్థ్యం వెలుగులోకి వస్తుందని సూచించారు. అర్జున్ టెండూల్కర్ బౌలింగ్ కన్నా బ్యాటింగ్ పై ఎక్కువ ఏకాగ్రత పెట్టాల్సిన అవసరం ఉందని యోగరాజ్ సింగ్ ఇటీవల 'క్రికెట్ నెక్ట్స్' కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "అర్జున్ విషయంలో నేను చెప్పేది ఒక్కటే, బౌలింగ్ పై కాస్త తగ్గించి, బ్యాటింగ్ పై ఎక్కువ దృష్టి పెట్టాలి" అని ఆయన అన్నారు. సచిన్, యువరాజ్ ల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని ప్రస్తావిస్తూ, "యువరాజ్ గనుక సచిన్ కొడుకును తన ఆధ్వర్యంలోకి తీసుకుని ఓ మూడు నెలలు శిక్షణ ఇస్తే, అతను మరో క్రిస్ గేల్ అవుతాడని నేను పందెం కాయగలను" అని యోగరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ఫాస్ట్ బౌలర్లు ఒత్తిడి సంబంధిత గాయాల (స్ట్రెస్ ఫ్రాక్చర్) బారిన పడితే, మునుపటి స్థాయిలో బౌలింగ్ చేయలేకపోవచ్చని, అందుకే బ్యాటింగ్ పై దృష్టి పెట్టడం మేలని ఆయన పరోక్షంగా సూచించారు. "అర్జున్ ను కొంతకాలం యువరాజ్ కు అప్పగించాలని నేను భావిస్తున్నాను" అని యోగరాజ్ తెలిపారు. గతంలో అర్జున్ టెండూల్కర్, యోగరాజ్ సింగ్ వద్ద శిక్షణ తీసుకున్నాడు. 2022 రంజీ ట్రోఫీ సీజన్ కు ముందు అర్జున్, యోగరాజ్ వద్ద 12 రోజుల పాటు శిక్షణ పొందాడు. ఆ తర్వాత గోవా తరపున పోర్వోరిమ్‌లో తన రంజీ అరంగేట్ర మ్యాచ్ లోనే అద్భుత శతకాన్ని నమోదు చేశాడు. సరిగ్గా 1988లో సచిన్ టెండూల్కర్ కూడా తన రంజీ అరంగేట్రంలో శతకం బాదడం విశేషం. 'అన్ ఫిల్టర్డ్ బై సమదీష్' కార్యక్రమంలో యోగరాజ్ మాట్లాడుతూ, "సచిన్ కొడుకు నా దగ్గరకు 12 రోజులు వచ్చాడు, సెంచరీ కొట్టాడు. అరంగేట్రంలోనే సెంచరీ చేసి, ఐపీఎల్ కు తిరిగి వెళ్లాక, అతని (అర్జున్) పేరు నాతో ముడిపడిపోతుందేమోనని కొందరు భయపడ్డారు. అతడిని (అర్జున్ ను) ఒక ఏడాది పాటు నా దగ్గర వదిలిపెట్టి చూడమని సచిన్ కు సూచించమని నేను యువీకి చెప్పాను" అని యోగరాజ్ పేర్కొన్నారు.

సుప్రీత నాయుడు చిత్రం-పర్ఫెక్ట్ మూమెంట్



# కుబేరా.. రిలీజ్ కు ముందే సేఫ్ జోన్ లో..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున కాంబినేషన్ లో కుబేరా మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం మేకర్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నారు. ఇప్పటికే అనౌన్స్ చేసిన జూన్ 20న విడుదల చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా లాస్ట్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ఎడిటింగ్ కంప్లీట్ అయ్యాక ఫైనల్ కాపీని మేకర్స్ సిద్ధం చేయనున్నారని సమాచారం. ఆ తర్వాత దేవి శ్రీ ప్రసాద్ రీ



రికార్డింగ్ చేయనున్నారట. అదే సమయంలో సినిమాపై ఆడియన్స్ లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. సూపర్ హిట్ కచ్చితంగా అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు.ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్.. పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన పోయిరా మామ లిరికల్ సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. స్టార్టింగ్ లో కాస్త స్లోగా అనిపించినా.. ఇప్పుడు మెల్లగా ఎక్కేస్తోంది. మరిన్ని సాంగ్స్ ను త్వరలోనే మేకర్స్ రిలీజ్ చేయనున్నారు.అయితే మూవీ బడ్జెట్ అనుకున్న దానికన్నా ఎక్కువే అయినట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. క్యాస్టింగ్ పారితోషికాలు, షూటింగ్ వ్యయాలు.. అలా వివిధ విషయాల్లో లెక్కలు చేంజ్ అయ్యాయని సమాచారం. మొత్తం కలిపి రూ.100 కోట్లు అయ్యి ఉండొచ్చని వినికిడి. కొద్ది రోజుల క్రితం ప్రీ రిలీజ్ బిజినెస్ స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది.ఇప్పటికే బడ్జెట్ లో 30 శాతం వచ్చేసిందట. హిందీ డబ్బింగ్, డిజిటల్, ఓటీటీ, ఆడియో డీల్స్ నుంచి పెట్టుబడిలో మేకర్స్ 30 శాతం రాబట్టినట్లు తెలుస్తోంది. తెలుగు, తమిళ థియేట్రికల్ రైట్స్ డీల్స్ ఖరారు అవ్వలేదట. అయితే వాటికోసం పలు సంస్థలు పోటీ పడుతున్నాయని వినికిడి. ఏదేమైనా రిలీజ్ కు ముందే మూవీ.. సేఫ్ జోన్ లో ఉందని ప్రచారం జరుగుతోంది. పెట్టుబడి విషయంలో ఎలాంటి డోకా లేదని టాక్.ఇక మూవీ విషయానికొస్తే.. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫిమేల్ లీడ్ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే ఆమె లుక్స్ ను మేకర్స్ రివీల్ చేశారు. జిమ్ సెర్ఫ్, దలీప్ తహిల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. అమిగోస్ క్రియేషన్స్ పై సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. మరి పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కానున్న కుబేరా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

ఆమె లేటెస్ట్ లుక్‌లో అనసూయను అభిమానులు పర్ఫెక్ట్ "బంగాలీర్ చూరి" అని పిలుస్తారు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com